



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 197 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 24 మార్చి 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 197 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 24 MARCH 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelluru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# జగన్ మౌనం... మోదీకి మద్దతివ్వడమే

- జగన్ మౌనానికి అర్థం మోదీకి మద్దతు ఇవ్వడమేనా?: షర్మిల
- డీలిమిటేషన్ పై జగన్ మౌనంగా ఉన్నారని షర్మిల మండిపాటు
- పరోక్షంగా జగన్ డీలిమిటేషన్ కు మద్దతు ఇస్తున్నట్టేనని వ్యాఖ్య
- డీలిమిటేషన్ పై చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాట్లాడాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:తన అన్న, వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. డీలిమిటేషన్ పై జగన్ మాట్లాడకుండా మౌనంగా ఉన్నారని... ఆయన మౌనానికి అర్థం నియోజకవర్గాల పునర్విభజనపై ప్రధాని మోదీకి మద్దతు ఇవ్వడమేనా? అని ఆమె ప్రశ్నించారు. జగన్ మౌనంగా ఉన్నారంటే... పరోక్షంగా డీలిమిటేషన్ కు మద్దతు ఇచ్చినట్టేనని అన్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఏపీ కాంగ్రెస్ పూర్తి మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. అందరూ కలిసి ఐక్యంగా పోరాటం చేస్తేనే మోదీకి బుద్ధి వస్తుందని చెప్పారు. డీలిమిటేషన్ పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మౌనం వహించడం ముమ్మాటికీ రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. డీలిమిటేషన్ పై చంద్రబాబు, పవన్ మాట్లాడాలని డిమాండ్ చేశారు. రాజకీయాలను పక్కన పెట్టి టీడీపీ, జనసేన, వైసీపీ డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా ముందుకు రావాలని కోరారు.

## చిక్కుల్లో టాలీవుడ్ స్టార్ హీరోలు!



- బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పై ఫిర్యాదు
- తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ కలకలం
- ఇప్పటికే పలువురు సినీ తారలపై కేసు
- బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పై రామారావు అనే వ్యక్తి ఫిర్యాదు
- ఫన్88 బెట్టింగ్ యాప్ కు ప్రచారం చేశారంటూ ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:బెట్టింగ్ యాప్స్ వ్యవహారంల టాలీవుడ్ లో కలకలం రేపుతోంది. ఇప్పటికే పలువురు సెలెబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. తాజా గా అగ్రహీరోలు బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పైనా ఫిర్యాదు చేసారు. వీరు బెట్టింగ్

వివరాలు 2లో..

## కరీంనగర్ లో కేటీఆర్ కాన్వాయ్ లో అపశృతి

- కరీంనగర్ పర్యటనలో ఉన్న కేటీఆర్
- కానిస్టేబుల్ పద్మజను ఢీకొన్న బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ బైక్
- పద్మజను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన పార్టీ శ్రేణులు



పెన్ పవర్ డెస్క్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు కరీంనగర్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో అపశృతి చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ

వివరాలు 2లో..


## అమృత్ సర్ లో స్వర్ణ దేవాలయాన్ని సందర్శించిన నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు



- పంజాబ్ లో పర్యటించిన లోకేశ్ కుటుంబం
- స్వర్ణ దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు
- అందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించానన్న లోకేశ్

వివరాలు 2లో..

## భగత్ సింగ్ కు మోదీ, చంద్రబాబు నివాళి



- భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కిన రోజు
- 1931 మార్చి 23న వీరిని ఉరి తీసిన బ్రిటీష్ ప్రభుత్వం
- ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుందామన్న చంద్రబాబు
- వీరి పేర్లు వింటేనే గుండె గర్వంతో నిండిపోతుందన్న మోదీ

పెన్ పవర్ డెస్క్:స్వాతంత్ర్య సమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన సంగతి తెలిసిందే. వారు ప్రాణత్యాగం చేసిన షహీద్ దివస్ సందర్భంగా వారికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. భారత జాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 ఏళ్ల వయసులోనే వీరోచిత పోరాటాలు చేసి యువ

వివరాలు 2లో..

## టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నాపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు

- అక్రమ వసూళ్ల వ్యవహారంలో విడదల రజనిపై కేసు నమోదు
- ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఈ కుట్రకు కారణమన్న రజని
- గతంలో తన కాల్ డేటా తీసే ప్రయత్నం కూడా చేశారని మండిపాటు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని బెదిరింపులకు గురిచేసి రూ.2.20 కోట్లు వసూలు చేశారంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజనిపై సీఐడీ కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విడదల రజని మీడియాతో



## జగన్, కేసీఆర్ పై సోము వీర్రాజు విమర్శలు



- జగన్ మళ్లీ సీఎం అవుతానని కలలు కంటున్నారన్న వీర్రాజు
- వైసీపీకి 20 శాతం ఓట్లు కూడా రాకుండా చూస్తామని వ్యాఖ్య
- కేసీఆర్ రాత్రిపూట నిద్రపోవడం లేదన్న వీర్రాజు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర విమర్శలు గుప్పించారు. మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని జగన్ కలలు కంటున్నారని... వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 20 శాతం ఓట్లు కూడా రాకుండా చూస్తామని చెప్పారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళతానని జగన్ చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. 2014లో జగన్ కు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చినప్పటికీ అసెంబ్లీకి వెళ్లలేదని సోము వీర్రాజు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఇస్తే సభకు వస్తానని అంటున్నారని... జగన్ ది రెండు నాల్కల ధోరణి అని విమర్శించారు.

వివరాలు 2లో..

## ఎవరైనా పంట కాలువల్లో చెత్త వేస్తే రూ.1000 ఫైన్

- స్థానిక ఎమ్మెల్యేగా రఘురామ ప్రకటన
- ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడి
- జరిమానాలతో వచ్చిన డబ్బును కాలువల అభివృద్ధికి వినియోగిస్తామని వివరణ

పెన్ పవర్ డెస్క్:పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియో జకవర్గ ప్రజలకు స్థానిక టీడీపీ ఎమ్మెల్యే, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఓ మోస్తరు హెచ్చరిక జారీ చేశారు. ఉండి నియోజకవర్గంలో ఎవరైనా పంట కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్తను వేస్తే వారికి రూ.1000 జరిమానా విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..



## స్టాలిన్ ప్రస్తుత కథానాయకుడు అయినప్పటికీ... హీరో రేవంత్ రెడ్డే

- డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా జరిగిన సమావేశానికి తెలంగాణ ప్రభుత్వం మద్దతు తెలిపిందన్న కేకే
- ప్రతి రాష్ట్రానికి పార్లమెంట్ లో బలమైన ప్రాతినిధ్యం ఉండాలని వ్యాఖ్య
- అమిత్ షా వంటి వ్యక్తులతో సమస్యలు పరిష్కారం కావన్న కేకే

పెన్ పవర్ డెస్క్:డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ చెన్నైలో జరిగిన సమావేశానికి తెలంగాణ ప్రభు త్వం పూర్తి మద్దతును ప్రకటించిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు తెలిపారు. డీలిమిటేషన్ వ్యవహారంలో ప్రస్తుత కథానాయకుడు స్టాలిన్ అయినప్పటికీ... హీరో మాత్రం రేవంత్ రెడ్డేనని అన్నారు. హైదరాబాద్ లో

వివరాలు 2లో..



## బీసీలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన పార్టీ టీడీపీ



- వైసీపీని వీడి టీడీపీలో చేరిన వడ్డెర నేతలు
- గుంటూరులో కార్యక్రమం
- వడ్డెర నేతలకు టీడీపీ కండువాలు కప్పిన పెమ్మసాని

పెన్ పవర్ డెస్క్: వడ్డెర సామాజిక వర్గ నేతలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. గుంటూరులో కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమక్షంలో వారు టీడీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ, బీసీలకు జాతీయస్థాయిలో రాజకీయ గుర్తింపు తెచ్చిన పార్టీ టీడీపీ అని స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో బీసీలు అన్ని రకాలుగా మోసపోయారని, వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు.

## నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్

- నితీశ్ కుమార్ మానసిక స్థితిపై ప్రశాంత్ కిశోర్ సందేహాలు
- రాష్ట్ర వ్యవహారాలపై అవగాహన లేదని విమర్శలు
- పాలనపై నియంత్రణ కోల్పోయారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఇటీవల ఓ కార్యక్రమంలో జాతీయ గీతాలాపన జరుగుతుండగా, పక్కనున్న వ్యక్తితో పరాచికాలు ఆడడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. జాతీయ గీతాన్ని నితీశ్ కుమార్ అవమానించారంటూ రాజకీయ విమర్శకులు ధ్వజమెత్తారు. ఈ క్రమంలో, మాజీ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ కూడా విమర్శనాస్త్రాలు సంధించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మానసిక పరిస్థితిపై సందేహాలు వ్యక్తం చేశారు. నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్ గా కనిపిస్తున్నారని, అటు శారీరకంగానూ అలసిపోయి పాలనా నియంత్రణ కోల్పోయారని వివరించారు. "నితీశ్ కుమార్ ఆరోగ్యం గురించి మొదట మాట్లాడింది ఆయన మిత్రపక్ష నేత సుశీల్ కుమార్ మోదీ. అప్పటి నుంచి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రెడీ అయిపోవాల్సిందేనా?

మాజీ మంత్రి విడదల రజనీపై ఏసీబీ కేసు నమోదయింది. ఆమెను త్వరలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది. ఏసీబీ కేసులో విడదల రజనీతో పాటు మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ అధికారులను పంపించి బెదిరించి యడ్లపాడులోని స్టోన్ క్రషర్ నుంచి 2.20 కోట్ల రూపాయలు విడదల రజనీ బ్యాచ్ వసూలు చేసిందని ఏసీబీ ఆరోపిస్తుంది. రజనీతో పాటు ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపైన కూడా కేసులు నమోదు చేశారు. అనేక సెక్షన్లకింద నమోదయిన ఈకేసుల్లో ఏ2 నిందితురాలిగా విడదల రజనీ ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇచ్చిననివేదిక ను ఆధారంగా చేసుకుని కేసు నమోదయింది.

**2.20 కోట్లు తీసుకుని...**

2020లో ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. స్టోన్ క్రషర్ ను క్లోజ్ చేయకుండా ఉండాలంటే తమకు 2.20 కోట్ల రూపాయలు చెల్లించాలని బెదిరించడంతో దాని యజమానులు చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావులు రజనీని కలిసి చర్చించారు. తర్వాత రజనీ అనుచరులకు ఆ డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. డబ్బులు ఇవ్వడం ఆలస్యమయిందని భావించి, ఆగ్రహించి రజనీ విజిలెన్స్ అధికారుల చేత స్టోన్ క్రషర్ పై దాడులు కూడా నిర్వహించి దాని యజమానులను భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా ఫిర్యాదు అందింది. ఎవరి అనుమతి లేకుండానే విచారణ చేసిన అప్పటి ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను కూడా ఈకేసులో నిందితులుగా చేర్చారు.

**బెదిరించి.. దాడులు చేయించి...**

స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి యాభై కోట్ల రూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ ను నిర్వహిస్తున్నారని విజిలెన్స్ అధికారుల బెదిరింపులకు దిగారన్నఆరోపణలున్నాయి. దీంతో భయపడిన స్టోన్ క్రషర్ యజమానులు రజనీని కలసి తమకు జరిమానా పడకుండా సాయంచేయాలని కోరగా, అందుకు ప్రతిగా 2.20 కోట్ల రూపాయలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఇప్పుడు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఎఫ్ఐఆర్ లో కూడా విడదల రజనీ ప్రమేయం ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో విడదల రజనీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లే కనపడుతుంది. పోసాని బెయిల్ పై బయటకు రావడంతో తర్వాత ఇక జైలుకు వెళ్లేది విడదల రజనీ అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి.

# భగత్ సింగ్ కు మోదీ, చంద్రబాబు నివాళి

- మొదటి పేజీ తరువాయి

హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమరవీరులు అని చంద్రబాబు కొనియాడారు. ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారికి నివాళి అర్పిద్దామని చెప్పారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు ప్రధాని మోదీ కూడా నివాళి అర్పించారు. వీరి పేర్లు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో నిండిపోతుందని చెప్పారు. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడారని అన్నారు. ఈ త్యాగమూర్తులను ఈరోజు దేశం స్మరించుకుంటోందని చెప్పారు. 1931 మార్చి 23న ఈ ముగ్గురినీ బ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసింది. బ్రిటీష్ అధికారి శాండర్స్ ను హత్య చేయడం, పార్లమెంట్ లో బాంబులు వేయడం వంటి కారణాలు చూపుతూ ఈ ముగ్గురినీ ఉరి తాశారు. ఈ ఘటన భారత స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రతరం చేసింది. వీరి ప్రాణత్యాగాలకు గుర్తుగా ప్రతి ఏడాది మార్చి 23న అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారు.

# చిక్కుల్లో టాలీవుడ్ స్టార్ హీరోలు!

- మొదటి పేజీ తరువాయి

యాప్స్ కు ప్రచారం చేశారంటూ హైదరాబాద్ పోలీసులకు ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు అందింది.

రామారావు అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేశారు. ఫన్88 అనే బెట్టింగ్ యాప్ కు బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ ప్రచారం చేశారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెద్ద హీరోలు ప్రమోటింగ్ చేయడం వల్ల చాలామంది ఈ బెట్టింగ్ యాప్ లో డబ్బులు పెట్టి పెద్ద ఎత్తున నష్టపోయారని రామారావు వివరించారు.

బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, ప్రణీతలపై ఇప్పటికే కేసులు నమోదవడం తెలిసిందే. పలువురు యాంకర్లు, యూట్యూబర్లు కూడా కేసులు ఎదుర్కొంటున్నారు.

# టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నాపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ సంచలన ఆరోపణలు చేశారు. నరసరావుపేట టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఈ కుట్రకు కారణమని అన్నారు. ఆయన చేస్తున్న వ్యాపార లావాదేవీలకు సహకరించాలని గతంలో తనపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారని... దానికి తాను అంగీకరించకపోవడంతో తప్పుడు కేసులు పెట్టించారని ఆరోపించారు. తనపై అక్రమ కేసులు పెట్టించి, రాజకీయంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రజని అన్నారు. తన కుటుంబాన్ని, జర్మనీలో ఉన్న తన మరిదిని కూడా వివాదంలోకి లాగుతున్నారని మండిపడ్డారు. అంతా తాను చూసుకుంటానని చెప్పి, ఆ తర్వాత తప్పుడు కేసులు పెట్టించారని దుయ్యబట్టారు. కృష్ణదేవరాయలు గతం నుంచే తనపై ద్వేషంతో వ్యవహరిస్తున్నారని అన్నారు.

2020లో వైఎస్ వర్ధంతి సందర్భంగా గురజాల పీఎస్ లో ఆయన అధికారాన్ని తమపై చూపించారని రజని చెప్పారు. తన ఫోన్ డేటాను తీసే ప్రయత్నం కూడా చేశారని... ఒక సిట్టింగ్ ఎమ్మెల్యే కాల్ డేటాను తీసే అధికారం ఎంపీకి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. తనపై కేసు నమోదు చేయడం రాజకీయ కుట్రలో భాగమని చెప్పారు.

# నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్

- మొదటి పేజీ తరువాయి

చాలా మంది బీహార్ మంత్రులు ఆయన ఆరోగ్యం గురించి మాట్లాడారు. నేను జనవరి వరకు దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ బీపీఎస్సీ నిరసనల సమయంలో నితీశ్ కుమార్ మానసిక స్థితి క్షీణించిందని, రాష్ట్రంలో ఏం జరుగుతుందో ఆయనకు తెలియదని నేను గ్రహించాను" అని ప్రశాంత్ కిశోర్ వివరించారు. జాతీయ గీతం ఆలపిస్తుండగా నితీశ్ కుమార్ తన ప్రధాన కార్యదర్శితో మాట్లాడుతున్న వీడియో వైరల్ కావడంతో ఈ విమర్శలు ఊపందుకున్నాయి. జాతీయ గీతాన్ని అవమానించారంటూ ప్రతిపక్ష నేతలు నితీశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నితీశ్ కుమార్ తన మంత్రి మండలిలోని మంత్రుల పేర్లను చెప్పలేరని, ఆయన మానసికంగా దృఢంగా లేరని ప్రశాంత్ కిశోర్ అన్నారు. "నితీశ్ కుమార్ రాజీనామా చేయాలి. ప్రధాని, హెూంమంత్రికి నితీశ్ కుమార్ మానసికంగా సరిగా లేరన్న విషయం తెలియకపోవచ్చు. నితీశ్ పరిస్థితిని వారికి తెలియజెప్పాల్సిన బాధ్యత బీజేపీ వహించాలి" అని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ నాయకత్వంపై ప్రశాంత్ కిశోర్ గత కొన్ని వారాలుగా గళం విప్పుతున్నారు. రాబోయే ఎన్నికల్లో జేడీ(యూ)ని ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. నితీశ్ కుమార్‌ను అడ్డుపెట్టుకుని బీజేపీ అధికారాన్ని అనుభవిస్తోందని, ప్రభుత్వ పదవీకాలం ముగిసేలోపు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసేందుకే మంత్రివర్గ విస్తరణ జరిగిందని ఆయన ఆరోపించారు. అటు, నితీశ్ కుమార్ ప్రవర్తనను ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ ఖండించారు. "జాతీయ గీతాన్ని అవమానించడాన్ని భారతదేశం సహించదు" అని అన్నారు. నితీశ్ కుమార్ నాయకత్వం క్షీణిస్తోందని చెప్పడానికి ఇంతకంటే ఎక్కువ రుజువులు అవసరం లేదని ఆయన ప్రశ్నించారు.

కాగా, నితీశ్ కుమార్ ఆరోగ్యంగానే ఉన్నారని ఆయన కుమారుడు నిశాంత్, జేడీ(యూ) నేతలు కొట్టిపారేశారు. నితీశ్ కుమార్ నూటికి నూరు శాతం ఆరోగ్యంగా ఉన్నారని, మరోసారి ముఖ్యమంత్రిగా పనిచేయగలరని నిశాంత్ పేర్కొన్నారు.

# రుషికొండకు బ్లూ ఫ్లాగ్ హెూదా పునరుద్ధరణ... మంత్రి కందుల దుర్గేశ్ స్పందన

**కొన్ని రోజుల కిందట విశాఖ రుషికొండ బీచ్ ను పరిశీలించిన బ్లూ ఫ్లాగ్ జ్యూరీ**

**బ్లూ ఫ్లాగ్ ను పునరుద్ధరిస్తున్నట్టు ప్రకటన**

**సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ లకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేశ్**



విశాఖలోని రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ హెూదాను పునరుద్ధరించడం తెలిసిందే. బ్లూ ఫ్లాగ్ జ్యూరీ శుక్రవారం నాడు రుషికొండ బీచ్ ను పరిశీలించి, అన్ని అంశాలపై సంతృప్తి వ్యక్తం చేసింది. రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరిస్తున్నట్టు బ్లూ ఫ్లాగ్ ఇండియా నేషనల్ ఆపరేటర్ డాక్టర్ శ్రీజిత్ కురూప్ ఓ ప్రకటనలో తెలిపారు. దీనిపై ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు. రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ కోసం కృషి చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు.

ముఖ్యంగా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వివరించారు. మరి కొన్ని బీచ్ లకు కూడా బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపామని మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు.

# జగన్, కేసీఆర్ పై సోము వీర్రాజు విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

వైసీపీని ఖాళీ చేయించడమే కూటమి లక్ష్యమని చెప్పారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా వీర్రాజు విమర్శలు గుప్పించారు. కేసీఆర్ తన కుమార్తె కవిత, కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీశ్ రావు గురించి ఆలోచిస్తున్నారని... ఆయన రాత్రిపూట నిద్రపోవడం లేదని అన్నారు. తెలంగాణ ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్పి పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించారని విమర్శించారు.

# ఎవరైనా పంట కాలువల్లో చెత్త వేస్తే రూ.1000 ఫైన్

- మొదటి పేజీ తరువాయి

ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని రఘురామ వెల్లడించారు. ఈ జరిమానా ద్వారా వచ్చిన మొత్తాన్ని కెనాల్ డెవలప్ మెంట్ ఫండ్ (కాలువ అభివృద్ధి నిధి)కి జమ చేసి, పంట కాలువలను శుభ్రం చేసేందుకు వినియోగిస్తామని తెలిపారు. అయితే, జరిమానా కట్టే పరిస్థితి రాకుండా ప్రజలందరూ కాలువలను శుభ్రంగా ఉంచుతారని ఆశిస్తున్నానని రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు.

# కరీంనగర్ లో కేటీఆర్ కాన్వాయ్ లో అపశృతి

- మొదటి పేజీ తరువాయి

కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె కాలు విరిగింది. వెంటనే పార్టీ శ్రేణులు ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేటీఆర్ ఆరా తీశారు. పద్మజకు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

# స్టాలిన్ ప్రస్తుత కథానాయకుడు అయినప్పటికీ... హీరో రేవంత్ రెడ్డే

- మొదటి పేజీ తరువాయి

సభ పెడతామని చెప్పడం దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి కీలక పరిణామమని చెప్పారు. ఈ సభ రాజకీయ అజెండాను మలుపు తిప్పే అవకాశం ఉందని అన్నారు. డీలిమిటేషన్ అనేది కేవలం పార్లమెంట్ సీట్ల పెంపు గురించి మాత్రమే ఉండకూడదని అన్నారు. జనాభా గణన జరిగిన తర్వాత ప్రతిసారి ఇదే వివాదం తెరపైకి వస్తుందని చెప్పారు. పార్లమెంట్ లో ప్రతి రాష్ట్రానికి బలమైన ప్రాతినిధ్యం ఉండాలని అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఫెడరలిజాన్ని పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. స్టేట్ లిస్ట్ ను తగ్గించి, సెంట్రల్ లిస్ట్ ను పెద్దది చేశారని మండిపడ్డారు. దీని ఫలితంగా రాష్ట్రాల హక్కులు తగ్గిపోతున్నాయని చెప్పారు. జమ్మూకశ్మీర్, అసోం వంటి ప్రాంతాల్లో సీట్లను పెంచే ప్రయత్నం చేస్తున్నారని... దక్షిణాదికి అన్యాయం జరిగేలా అడుగులు వేస్తున్నారని కేకే మండిపడ్డారు. అమిత్ షా వంటి వ్యక్తుల మైండ్ సెట్ తో సమస్యలు పరిష్కారం కావని చెప్పారు.

# అమృత్ సర్ లో స్వర్ణ దేవాలయాన్ని సందర్శించిన నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు

పెన్ పవర్ డెస్క్:ఏపీ మంత్రి నారా లోకేశ్ నేడు కుటుంబ సమేతంగా పంజాబ్ లో పర్యటించారు. అమృత్ సర్ లో ఉన్న సిక్కుల సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం స్వర్ణ దేవాలయాన్ని సందర్శించారు. స్వర్ణ దేవాలయంలో లోకేశ్ దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... అందరికీ సుఖశాంతులు కలగాలని ప్రార్థించినట్టు తెలిపారు. కాగా, స్వర్ణ దేవాలయ సందర్శన సందర్భంగా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ సిక్కు మతాచారాల ప్రచారం తలకు పవిత్రమైన వస్త్రాన్ని కట్టుకుని ప్రార్థనల్లో పాల్గొన్నారు.

# ప్రముఖ గాంధేయవాది పసల కృష్ణభారతి మృతి పట్ల సీఎం చంద్రబాబు స్పందన

**ఈ తెల్లవారుజామున కన్నుమూసిన పసల కృష్ణభారతి**

**హైదరాబాదులోని స్వగృహంలో తుదిశ్వాస విడిచిన వైనం**

**ఎంతో బాధపడ్డానని తెలిపిన సీఎం చంద్రబాబు**

ప్రముఖ గాంధేయవాది పసల కృష్ణభారతి ఈ తెల్లవారుజామున కన్నుమూశారు. ఆమె వయసు 92 సంవత్సరాలు. ఆమె మృతిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి చెందిన పసల కృష్ణభారతి హైదరాబాదులోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధపడ్డానని వెల్లడించారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పసల కృష్ణమూర్తి-అంజలక్ష్మి దంపతుల కుమార్తె అయిన కృష్ణభారతి జీవితాంతం గాంధేయవాదిగా ఉన్నారని, గాంధీజీ బోధించిన విలువలు పాటించారని చంద్రబాబు పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల్లో విద్యావ్యాప్తికి కృషి చేశారని... విద్యాసంస్థలు, గోశాలలకు విరాళాలు సమకూర్చారని వివరించారు. అలాంటి మహనీయురాలు మన మధ్య లేకుండా పోవడం తీరని లోటు అని చంద్రబాబు పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.


పెన్ పవర్
ప్రకాశం

# వచ్చే నెల 1న పెద్దగంజాంలో సీఎం చంద్రబాబు పర్యటన

24న క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

మండల అధ్యక్షులు ముఖ్య నేతలతో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే ఏలూరి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 23**

సీఎం నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 1న పర్చూరు నియోజకవర్గంలోని చిన్నగంజాం మండలం.. పెదగంజాం గ్రామంలో పర్యటన ఖరారైనట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడించారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హుటాహుటిన చంద్రబాబు పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు.. విజయవంతనికి చర్యలు .. చేపట్టే పనిలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగా తెదేపా ముఖ్య నేతలతో ఆదివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిశీలనకు సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో పెదగంజాంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెదేపా నేతలు, జనసేన ,భాజాపా ముఖ్యులతో కలసి పర్యటించేందుకు శ్రీకారం చుట్టారు. రెవెన్యూ, పోలీస్, వివిధ శాఖల.. ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు పర్యటనపై చేపట్టాల్సిన అంశాలను పరిశీలించనున్నారు. చంద్రబాబు నాయుడు బహిరంగ సభ, పింఛన్ల పంపిణీ వంటి వివిధ కార్యక్రమాల అమలకు పర్యవేక్షించనున్నారు. పర్యటన విజయవంతానికి మండల అధ్యక్షులు ముఖ్య నేతలను ఎమ్మెల్యే ఏలూరి సిద్ధం చేశారు.

## పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారణకు చర్యలు

ఎం.ఐ.జి లేఔట్ లో ఎక్కువ మందికి ప్రజలకు భాగస్వామ్యం

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద

*20 మంది లబ్ధిదారులకు 20.50 లక్షల చెక్కుల పంపిణీ*

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







**కందుకూరు పెన్ పవర్, మార్చి 23**

పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారణకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో చాలా రోజుల నుంచి ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని ఆ సమస్య నివారణకు పట్టణంలోని పామూరు రోడ్డు సర్కిల్ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి మహాదేవపురం రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

కందుకూరు పట్టణంలో కోట్లాది రూపాయలతో వెచ్చించిన ఎం.ఐ. జి లేఔట్ మిగతా నియోజకవర్గాల కంటే ధరలు అధికంగా ఉన్నందువలన, ధరలను మార్పు చేయాలని మునిసిపల్ శాఖ మంత్రి పి. నారాయణ ని వారిని కోరడం జరిగిందని త్వరలో ప్రజలకు అందుబాటు ధర లోకి తిరిగి ప్లాట్లను తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు.

నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా వచ్చిన చెక్కులను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు.

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యం కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చు చేసిన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. అధికారులకు వచ్చిన కొద్ది నెలలోనే అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకురావటం తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యమైంది అన్నారు. నియోజకవర్గంలోని 20 మంది లబ్ధిదారులకు 20.50 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వడ్లమూడి సురేష్, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, కూనం నరేంద్ర, అల్లం వెంకటేశ్వర్లు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## పెన్ పవర్ కథనానికి విద్యుత్ అధికారుల స్పందన

ఎస్సీ పాలెంలో తీరిన విధ్యుత్ సమస్య

**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి 23**

ఎస్సీ పాలెంలో...లో ఓల్టేజీ అనే శీర్షికను మార్చి 19 వ తేదీన పెన్ పవర్ దినపత్రిక లో ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. వెంటనే చర్యలు చేపడుతూ రెండో ట్రాన్స్ ఫార్మర్ నుండీ ఎస్సీ పాలానికి కనెక్షన్ ఇచ్చి ఎస్సీ పాలెంలో...లో ఓల్టేజీ సమస్యని పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులు. విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులకు,సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన పెన్ పవర్ దినపత్రికకు ధన్యవాదాలు తెలిపిన పుల్లల చెరువు ఎస్సీ పాలెం నివాసులు. ఈ సందర్భంగా పుల్లల చెరువు ఏఈ కిషోర్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా విద్యుత్ సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్తు సరఫరాకు అహర్నిశలు కృషి చేస్తున్నామని వెల్లడించారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్




# కనుమరుగైపోతున్న పది నోటు



**కొమరోలు పెన్ పవర్ మార్చి 23.**

పది రూపాయల కరెన్సీ నోట్ల చలామణి రోజురోజుకూ తగ్గిపోతూ చివరకు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఒక రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయల కరెన్సీ నోట్లు పూర్తిగా కనుమరుగయ్యాయి. వాటి తరువాత పది రూపాయల నోటు పెద్ద కరెన్సీ నోటుగా చలామణి అవుతూ వచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా పది రూపాయల నోట్ల ముద్రణ తగ్గిపోవడంతో చలామణి కూడా గణనీయంగా తగ్గిపోయింది .పది రూపాయల నోట్లు అరకొరగా చలామణి అవుతున్నందువల్ల వ్యాపారస్తులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు .కొనుగోలుదారులకు పది రూపాయలు తిరిగి ఇచ్చేందుకు పది రూపాయల నోట్లు కొరత ఏర్పడడంతో వ్యాపారస్తులు కొనుగోలుదారులకు నచ్చచెప్పి పది రూపాయలకు సరిపడే ఇతర వస్తువులు ఇస్తున్నారు. అయితే స్మార్ట్ ఫోన్లు ,క్యూఆర్ బోర్డులు వాడకుండా వచ్చిన తర్వాత చిల్లర సమస్య చాలా వరకు తగ్గిందని చెప్పవచ్చు .అయినప్పటికీ పేదల నిరుపేద లకు అలాంటి అవకాశాలు లేకపోవడంతో వారు తప్పనిసరిగా ?10 నోట్ల మీదనే ఆధారపడి కొనుగోలు విక్రయాలు చేస్తున్నారు. బ్యాంకులలో కూడా పది రూపాయల కరెన్సీ నోట్లు లభించడం లేదు .చిరిగిన పాతబడిన నోట్లే బ్యాంకులలో దర్శనమిస్తున్నాయి. దీనితో వ్యాపారులు సైతం చిరిగిన పూర్తిగా పాతబడిన పది రూపాయల కరెన్సీ నోటు తీసుకుంటున్నారు . పది రూపాయల కరెన్సీ నోట్ల పరిస్థితి ఇలాగే కొనసాగితే మరి కొన్ని రోజులలో పది రూపాయల కరెన్సీ నోటు పూర్తిగా కనుమరుగై,ఇప్పటికే కనుమరుగైన ఒకటి, రెండు, ఐదు రూపాయల కరెన్సీ నోట్ల సరసన చేరుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఒకటి, రెండు, ఐదు రూపాయల కరెన్సీ నోట్ల స్థానంలో నాణేలు వాడుకలోనికి వచ్చి చలామణి అవుతున్నాయి. అదే దారిలో పది రూపాయల కరెన్సీ నోటు స్థానంలో పది రూపాయల నాణెం వాడుకలోకి వచ్చింది. కానీ పది రూపాయల నాణేలపై అపోహలు ఇంకా తొలగిపోవకపోవడంతో ఇప్పటికీ



కొంతమంది చిరు వ్యాపారస్తులు, గ్రామాలలోని వ్యాపారస్తులు పది రూపాయల నాణేలను తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు. కొందరు పది రూపాయల నాణేలకు బదులుగా చినిగిన ,మాసిన పది రూపాయల నోట్లోనే తీసుకునేందుకు ఇష్టపడుతున్నారు . పది రూపాయల నోట్ల చలామణి గణనీయంగా తగ్గిపోవడంతో కొనుగోలుదారులు , వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారు.

**రోజురోజుకు తగ్గిపోతున్న పది రూపాయల కరెన్సీ నోట్ల చలామణి.**

**పది రూపాయల నోట్లు లభించకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వ్యాపారస్తులు, కొనుగోలుదారులు.**

**బ్యాంకులలో కూడా అందుబాటులో లేని పది రూపాయల కరెన్సీ నోట్లు.**

**గత్యంతరం లేని పరిస్థితులలో చలామణి అవుతున్న చిరిగిన, పాత నోట్లు.**

**ఇలాగే కొనసాగితే మరికొన్ని రోజులకు పది రూపాయల నోటు పూర్తిగా కనుమరుగై పోయే ప్రమాదం.**

**ఇప్పటికే పూర్తిగా కనుమరుగైన రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయల నోట్లు.**

**పది రూపాయల నాణేలు చలామణిలోకి వచ్చినప్పటికీ వాటిని తీసుకునేందుకు ఉత్సాహం చూపని వ్యాపారులు.**

## డాక్టర్ హనుమంత రావుకు మెడికల్ రిప్రెసెంటేటివ్స్ కృతజ్ఞతలు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 23**

మొట్టమొదటిసారిగా మెడికల్ రిప్రెసెంటేటివ్స్ కోసం 10000 రూపాయలు విలువచేసే రక్త పరీక్షలు, ఇతర టెస్టులు చేసి తగు సూచనలు చేసిన ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ మద్దూకూరి హనుమంతరావు కు మెడికల్ రిప్రెసెంటేటివ్స్ కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో తొలిసారిగా మెడికల్ రిప్రెసెంటేటివ్స్ ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సహకరించిన డాక్టర్ సేవలను మరువలేమని రిప్రెసెంటేటివ్స్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫార్మా కంపెనీ రిప్రజెంటివ్ లు జమ్ముల హరికృష్ణ, నారాయణ, చల్లా సాయి, ముదుకూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జం మనోహర్ పార్థివ దేహానికి నివాళులు



**చినగంజాం పెన్ పవర్, మార్చి 23**

చింతగుంపల సీనియర్ నేత ఉప సర్పంచ్ బెజ్జం మనోహర్ పార్థివ దేహానికి చిన్నగంజాం మండల పార్టీ అధ్యక్షులు పొద వీరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మనోహర్ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు మనోహర్ మృతి తెలుగుదేశం పార్టీకి ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. తెలుగుదేశం పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిందన్నారు. నివాళులర్పించిన వారిలో నాయుడు హనుమంతరావు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నాగరాజ్ గ్రామ సర్పంచ్, ఏలూరి క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు కొమ్మినేని వెంకట్, అఖిల్, తదితరులు ఉన్నారు.

## అంకమ్మతల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు





**కందుకూరు పెన్ పవర్, మార్చి 23:**

కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి పాల పొంగళ్ళు కార్యక్రమం ఆదివారం తిరునాళ్లను తలపించే విధంగా వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు అమ్మవారిని కన్నుల పండుగ గా అలంకరించారు. ఉదయం ఐదు గంటలకు పిన్నం రాజు కుటుంబ సభ్యులు అమ్మవారికి పొంగళ్ళు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి పాల పొంగళ్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళా భక్తులు ఎవరు ఇంటి వద్ద వారు పొంగళ్ళు పెట్టుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరి అమ్మవారికి పొంగళ్ళు నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా క్యూలైన్లు, షామ్యానాలు ఏర్పాటు చేశారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి కార్తీక్, గ్రామ దేవతల వారసత్వపు ధర్మకర్త దివి లింగయ్య నాయుడు, మాదాల మాల్యాద్రి,, వెంకటరెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పొదిలిలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు





**పొదిలి, పెన్ పవర్, మార్చి 23**

పొదిలిలో ఆదివారం నాడు అమరజీవి సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి స్థానిక విశ్వనాథపురం లోని బెల్లంకొండ నగర్ లో గల భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో పాల్గొన్న భగత్ సింగ్ పిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడి ప్రాణాలు అర్పించిన ధీరుడిగా అభివర్ణించారు ఆయనతోపాటు సుఖదేవ్, రాజ్ గురు లు కూడా తమ ప్రాణాలను తృణప్రాయంగా విడిచిపెట్టారని ఆమె చెప్పారు అటువంటి మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా విజయలక్ష్మి చెప్పారు భరతమాత బ్రిటిష్ వారి నుండి విడిపించేందుకు స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు ముందుగా కార్యాలయంలో ని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం భారతీయ జనతా పార్టీ విధానాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరిన షేక్ రఫీ, గుంటూరు నాగరాజు లను విజయలక్ష్మి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే పోలీసుల పల్లె నిద్ర - సీఐ ఖాజావలి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మార్చి 23**

నేరాల నియంత్రణకే పోలీసులు పల్లె నిద్రలు చేస్తున్నారని కనిగిరి సీఐ ఖాజావలి అన్నారు. శనివారం రాత్రి కనిగిరి మండల పరిధిలోని ఎరువారిపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, డెబిట్‌కార్డుల నెంబర్లు చెప్పవద్దన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమ శిక్షణతో చదువుకోవాలని సూచించారు. బాల్య వివాహాల నిషేధచట్టం తో పాటు పలు చట్టాలపై అవగాహన కలిగించారు. అలాగే బంగారు బాల్యం గ్రామ కమిటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామం లోని ఎస్ సి, ఎస్ టి కాలనీలలో బడి మానేసిన పిల్లల తల్లిదండ్రులతో బంగారు బాల్యం సమావేశం నిర్వహించారు. బడిలోనే బంగారు బాల్యము ఉందని బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని కోరారు. గ్రామస్తులు పిల్లలకు ఆధార్ కార్డు లేవని పుట్టిన తేదీల సర్టిఫికెట్లు లేవని సిఐ కు తెలపగా వెంటనే స్పందించిన సీఐ ఖాజావలి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి సర్టిఫికెట్లు అవసరమైన నేను బాధ్యత తీసుకుంటానని, పిల్లలకు ఎవరెవరికి ఏం అవసరమో లిస్ట్ తయారు చేయాలని సమావేశానికి హాజరైన అంగనవాడి టీచర్ కు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటయ్య, మేడం రమణారెడ్డి టీచర్, రిటైర్డ్ మండల విద్యాధికారి నాగిరెడ్డి, టిడిపి నాయకులు బీజ్జం వేంకటేశ్వరరెడ్డి, మేడం ఏరికల రెడ్డి, ఏనుబారి ప్రభాకర్, బంగారు బాల్యం కమిటి సభ్యులు వెలుగు వి ఈ ఓ వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, కుమారి, దేవమ్మ, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, గుడ్ హెల్ప్ ప్రతినిధులు, ధనరాజు, శివ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల కు కరువుభత్యం, పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి !!

*సరెండర్ లీవ్ తదితర బకాయిలను చెల్లించాలి*

*ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు*

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 23**

ఉద్యోగులకు రావలసిన డి ఏ బకాయిలు, విదుదుదల చేయాలని , పి ఆర్సీ ని ప్రకటించి ఐఆర్ ఇవ్వావలని , ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి డి . శ్రీనివాసరావు డిమాండ్ చేశారు . కాకుండా సి పీఎస్ ఇచ్చిన మాటమేరకు రద్దు చేయాలని కోరారు. ఇటీవల గిద్దలూరు లో జరిగిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గిద్దలూరు జోన్ ప్రాంతీయ విద్యా సదస్సుపై సమీక్ష సమావేశం ఆదివారం గిద్దలూరు మండల ప్రాథమికోన్నత పాఠశాల, లో జోనల్ కన్వీనర్ టి సుబ్బరాయుడు అధ్యక్షతననిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా అధ్యక్షుడు శ్రీవాక జనార్ధన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు ,రాష్ట్ర పూర్వ కార్యదర్శి శ్రీ బి రవిబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జోనర్ కన్వీనర్ టి సుబ్బరాయుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గిద్దలూరు జోన్ ప్రాంతీయ విద్యా సదస్సును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . జిల్లా అధ్యక్షులు శ్రీ వాకా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు లో జరిగిన ప్రాంతీయ విద్యాసాదస్సును విజయవంతం చేసినందుకు గిద్దలూరు జోనల్ బాధ్యులను అభినందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ బి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగస్తులకు రావలసిన కరువు భత్యం లను, పి ఆర్ సి ని, జెడ్పిపిఎఫ్,ఎపిజిఎల్ఐ క్లోజర్స్, లోన్లను ను, సరెండర్ లీవ్ బకాయిలు



చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి రవి మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేసి 2003 డి య స్సి వాళ్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో గిద్దలూరు జోన్ ప్రాంతీయ సదస్సు కో- ఆర్డినేటర్సు ఎం వెంకటరామి రెడ్డి కే మూర్తయ్య, సీనియర్ కార్యకర్తలు కొమరోలు, గిద్దలూరు, రాచర్ల మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సబ్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనముగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 23**

చంద్రశేఖరపురం పట్టణం లోని నారాయణస్వామి కాంప్లెక్స్ లో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర సాధన కోసం స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా పోరాడి పసిప్రాయంలోనే ప్రాణాలు తుణప్రాయంగా వదిలేశారని అన్నారు బ్రిటిష్ వాళ్లకు తొత్తులుగా పనిచేసిన నేటి పాలకులు దేశభక్తులుగా చెప్పుకుంటున్నారని అన్నారు నిజమైన దేశభక్తులు భగత్ సింగ్, రాజు గురువు, సుఖదేవులే అన్నారు దేశ సమైక్యత కోసం భారతదేశ ప్రజలందరూ ఉద్యమించి లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుంటే రాజకీయ లబ్ధి కోసం మత శక్తులు కుట్రలు పన్నుతున్నాయని అన్నారు ప్రజల సంపదను మొత్తం కార్పొరేట్లకు దోచిపెట్టి పేదలపై అనేక భారాలు మోపుతున్నారు వారి మోసపూరితపు చర్యలు కప్పిపుచ్చుకోవటం కోసం మతాన్ని అడ్డం పెట్టి నీచ రాజకీయాలు చేస్తున్నారని ఇటువంటి వారి దుర్మార్గపు ఆలోచనలను ప్రజలందరూ తెలుసుకొని సంపదను, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత భారత ప్రజలందరిపై ఉందన్నారు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో విఫల మయ్యారు అని అన్నారు ఉపాధి కల్పన మరిచారని అన్నారు దేశ యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు దేశ సమైక్యత సమగ్రత కోసం లౌకిక ప్రజాస్వామ్య విలువలు కాపాడుకోవడం కోసం యువత ముందుకు రావాలని అందుకు భగత్ సింగ్ ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్ల కొండయ్య, ఎన్ వెంకట్రామయ్య, యు రాజలక్ష్మి, గుర్రం లక్ష్మయ్య, పొదిలి నరసింహులు, ఎస్ పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత బెట్టింగ్ మాయలోపడొద్దు

### గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 23**

ఐపీఎల్ ప్రారంభం అవ్వడంతో అత్యాశతో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని యువకులు బెట్టింగ్ ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దని గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ కోరారు. బెట్టింగ్ పాల్పడుతు దొరికితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. అలాగే పదవ తరగతి విద్యార్థులు ఐపీఎల్ మోజులో పడి చదువును అశ్రద్ధ చేయొద్దని, మంచిగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. బెట్టింగ్ బుక్కర్స్ గురించి సమాచారం తెలిస్తే గిద్దలూరు పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సీఐ సురేష్ తెలిపారు.

## 328 మందికి కంటి వైద్యపరీక్షలు

**- శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

**చేపడుతున్న సేవలను ప్రశంసించిన ప్రజలు**

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మార్చి 23**

జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 328 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 180 మంది ఆపరేషన్ చేయించుకోవాలని వైద్యులు సూచించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి కంటి చూపు పరీక్షలు బీపీ, షుగర్ పరీక్షలు శంకర్ కంటి ఆసుపత్రి పారామెడికల్ స్టాఫ్ నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన వారిని డా. అపర్ణ, డా. ఆకాంక్ష తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్ల నిమిత్తం 43 మందిని పెదకాకానిలోని శంకర కంటి ఆసుపత్రికి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనాలలో తరలించారు. మిగిలిన వారిని విడతలవారీగా ఆపరేషన్ల నిమిత్తం పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలు ప్రశంసించారు. కార్యక్రమంలో వాలంటీర్లుగా తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# 22 రోజులపాటు పూర్తి అయిన రంజాన్ ఉపవాస దీక్షలు

## మరో ఏడు రోజులు కొనసాగుతున్న దీక్షలు -ఆదివారం నాటికి 22 రోజుల దీక్షలు పూర్తి చేసుకున్న ముస్లిం భక్తులు





**కొమరోలు పెన్ పవర్ మార్చి 23**

రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు ఆదివారం నాటికి 22 రోజులు పూర్తి అయ్యాయి. మరో ఏడు రోజులు పాటు కొనసాగనున్నాయి .ఈనెల 1వ తేదీ నుంచి రంజాన్ మాసం ప్రారంభమైంది. రెండవ తేదీ నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. దీక్షలు ప్రారంభమైనప్పటి నుంచి ఎండ తీవ్రత, వడగాడ్పులు రోజురోజుకు అధికమవుతున్నాయి. అయినప్పటికీ ముస్లిం పెద్దలు, పిల్లలు, మహిళలు ,బాలికలు తాము చేపట్టిన దీక్షలను కొనసాగిస్తున్నారు. పెద్దలతో పాటు పిల్లలు కూడా పట్టువదలక రంజాన్ దీక్షలను కొనసాగిస్తున్నారు. ఈనెల 30వ తేదీతో రంజాన్ మాసం ముగియనున్నది . ఆరోజు సాయంత్రం నెలవంక కనిపించనున్నది .ఆ తర్వాత రోజు ఈ నెల 31వ తేదీన ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని మత పెద్దలు చెబుతున్నారు. శనివారం సాయంత్రం కొద్దిపాటి చిరుజల్లు కురువగా ,ఆదివారం రోజు వలే ఎండ తీవ్రత అధికంగానే ఉన్నప్పటికీ ,సాయంత్రం 6 గంటల నుంచి చల్లని గాడులు వీస్తున్నాయి. దీనితో ఉపవాస దీక్ష పరులతో పాటు అన్ని వర్గాల ప్రజలు కొంత ఊరట చెందుతున్నారు. ఫోటో రైటర్ 22వ రోజు ఉపవాస దీక్షలను విరమిస్తున్న ఇఫ్తార్ భక్తులు చిన్నారులు.

# చలి వేంద్రం ప్రారంభం




**పెద్ద దోర్నాల పెన్ పవర్ మార్చి 23**

మండలంలోని చిన్న దోర్నాల అడ్డరోడ్ దగ్గర సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రము ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన దోర్నాల మండల వైయస్సార్సీపి కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం నా ఎక్కువగా ఉండటం వలన చలివేంద్రం ప్రజలకు ఉపయోగపడుతుందని అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ యాక్టివ్ సింగా ప్రసాదు, యర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ చాట్ల గంగయ్య, పాస్టర్ సింగ్ ఏసన్న, ముండ్ల చిన్నకోటయ్య మంద నాగేష్ తదితర పాస్టర్లు, సంఘస్తులు, యవనస్తులు అధిక సంఖ్యలో పాల్గొనిరి.

# సమాజాభివృద్ధి కోసం కలసికట్టుగా ముందుకు సాగుదాం

### మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మువ్వల పార్థసారథి




**పొదిలి, పెన్ పవర్, మార్చి 23**

సమాజాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుదామని పొదిలి మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మువ్వల పార్థసారథి కోరారు ఆదివారం నాడు పొదిలిలో మానవతా స్వచ్ఛంద సంస్థ నెలవారి సమీక్షా సమావేశం జరిగింది సమావేశానికి సమస్త చైర్మన్ మువ్వల పార్థసారథి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సమావేశంలో స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి చర్చించారు అలాగే తమ సంస్థ ద్వారా చేపట్టబోయే కార్యక్రమాల గురించి కూడా సభ్యులు సుదీర్ఘంగా చర్చించుకున్నారు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్లలో ఒకరైన అప్పల వెంకట సత్యనారాయణ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అల్పాహార విందును సభ్యులు స్వీకరించారు అలాగే అప్పల వెంకట సత్యనారాయణ దంపతులను శాలువా, పూలదండలతో సత్కరించారు అనంతరం మానవత స్వచ్ఛంద సంస్థ నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించిన కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి సోమిశెట్టి చిరంజీవి, సభ్యులు కాటూరి వెంకటనారాయణ బాబు, కళ్ళం వెంకట సుబ్బారెడ్డి, బండి అశోక్, కాసు వెంకటేశ్వర రెడ్డి, సోమిశెట్టి శ్రీదేవి, వి శిరీష తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టులో ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభలు

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 23**

పోరాటాల పురిటి గడ్డ ప్రకాశం జిల్లా ఒంగోలులో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు ఆగస్టులో నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ వంద సంవత్సరాల ఉద్యమ చరిత్ర గలిగిన సిపిఐ రాష్ట్ర మహాసభల నిర్వహణకు ఒంగోలు సిద్ధమవుతుందన్నారు. జిల్లాలోని కమ్యూనిస్టు పార్టీ నాయకులు, పూర్వపు కార్యకర్తలు, సిపిఐ ఉద్యమ అభిమానులు, అందర్నీ కలుపుకొని త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో సిపిఐ ది వీరోచిత పోరాటాలు నిర్వహించిన చరిత్ర అన్నారు. పేదలకు భూములు పంపిణీ చేసిన చరిత్ర అన్నారు. సాంఘిక దురాచారాలను నిర్మూలించేందుకు పోరాడిన చరిత్ర అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కోసం, వ్యవసాయం కోసం, పారిశ్రామిక అభివృద్ధి కోసం, విద్య వైద్య ఉపాధి కోసం నిరంతరాయంగా ప్రజల ఏజెంట్ అని తమ ఎజెండాగా మార్చుకుని పాలకుల మెడలో ఉంచుతూ తన శక్తినంతా కూడగట్టుకుని వీరోచిత పోరాటాలు నిర్వహించిన పార్టీ అన్నారు. రాష్ట్ర మహాసభల నిర్వహణకు ప్రజలు పార్టీని తమ అక్కున చేర్చుకొని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో 9 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తానన్న హామీని గాలికి వదిలేసిందన్నారు. గతంలో ఎటువంటి ఇంటి స్థలం పొందని వారితో మాత్రమే ఇంటి స్థలం ఇస్తానని మాట మార్చింది అన్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ. 4 లక్షల హామీని పూర్తిగా మరిచిందన్నారు. ఈపాటికి ఇంటి నిర్మాణం సగంలో నిలిచిపోయిన వారికి ఎస్సీలకు రూ. 70 వేలు, ఎస్టీలకు లక్ష, బీసీలకు రూ. 50 వేలు ఏ ప్రాతిపదికన ఇస్తారో స్పష్టం చేయాలన్నారు. కొత్తగా నాలుగు లక్షలతో కలిపి ఇస్తారా, లేక పాత విధానాన్ని కొనసాగిస్తారో చెప్పాలన్నారు. ఏప్రిల్ 10వ తేదీన గత ప్రభుత్వ హయాం కాలంలో ప్రభుత్వం ఇచ్చిన 22,000 మంది లబ్ధిదారుల పక్షాన సిపిఐ భూ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూమి లే అవుట్లను పరిశీలిస్తామన్నారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 సెంట్లు చొప్పున లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో లబ్ధిదారుల పక్షాన సిపిఐ ఎర్రజెండాలు పాతుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ హాజరవుతారని తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, డి శ్రీనివాస్, అందె నా సరయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవస్థాన వార్షికోత్సవ ఆహ్వానం




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 23**

చంద్రశేఖరపురం పట్టణంలోని కొలువైన శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘనముగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జరగబోయే వార్షికోత్సవ వేడుకల పూజా కార్యక్రమంలో భాగంగా ఉదయము 8 గంటలకు దేవాలయ తోరణ అలంకారం, 8 గంటల 30 నిమిషములకు దంపతుల యోగాశాల ప్రవేశం,9 గంటలకు గణపతి పూజ, పుణ్య హావచనం, 9 గంటల 30 నిమిషములకు దీక్ష కంకణ దారణ, అంకురార్పణ,10 గంటలకు అఖండజ్యోతి ప్రజ్వలన, పంచామృత కలపనం,10 గంటల 30 నిమిషాలకు హోమకలాపం, 11 గంటలకు సహస్ర కుంకుమార్చన,12 గంటలకు పూర్ణహుతి , మహా మంత్రపుష్పములు మరియు తీర్థ ప్రసాదవితణ కార్యక్రమము అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో నిర్వహించనున్నట్లు తెలిపారు భక్తులు, గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొని పూజా కార్యక్రమంలను వీక్షించి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసినదిగా ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# గిద్దలూరు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

## పి ఆర్ కాలనీలో ఎమ్మెల్యే ముత్తుముల కు పౌరసన్మానం





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 23**

గిద్దలూరు నియోజక అభివృద్ధి తన బాధ్యత యని , గిద్దలూరు పట్టణాభివృద్ధి కి కృషి చేస్తానని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణం సుదరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అన్ని నెరవేర్చి ప్రజా మన్ననలు పొదుతానని ముత్తుముల పేర్కొన్నారు. ఆదివారం గిద్దలూరు పట్టణం, 14 వార్డు పి .ఆర్ కాలానికి చెందిన టిడిపి నాయకులు ,కార్యకర్తలు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం కళ్యాణ మండపంలోఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని ఘనంగా పౌర సన్మానం చేశారు. 2024 ఎన్నికలలో ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నార్యనస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చక స్వాములు తీర్థ, ప్రసాదాలనొసంగారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముఖ్య నాయకులు ఎమ్మెల్యేను పూలమాల శాలువాలతో ముంచెత్తారు. కాకుండా పుష్ప కిరీటం ధరింపచేసి గజమాలతో సత్కరించారు .ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు పలు అభ్యర్థనలను అందజేశారు. ముండ్లపాడు రోడ్డులోని స్మశాన వాటికను అభివృద్ధి చేసి, రక్షణ గోడ నిర్మించాలని, సగిలేరు వాగు ముంపు ప్రాంతాలలో రక్షణ గోడ ఏర్పాటు చేయాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటం తన బాధ్యత అని, ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తానన్నారు. గిద్దలూరు పట్టణ అభివృద్ధికి ఎన్డీయే కూటమి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాశీ రంగారెడ్డి, బోయిలపల్లి కిషోర్, బత్తుల వెంకటేశ్వర్లు, పట్టణ, కౌన్సిలర్లు, నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలకు గుర్తుగా షాహిద్ దివాస్



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 23**

ఒంగోలు జిల్లా గ్రంథాలయంలో భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖదేవ్ ల వర్ధంతిని గ్రంథ పాలకురాలు బొమ్మల కొటేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ వ్యక్తిత్వ వికాసకులు,. జాలాది మోహన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షాహిద్ దివాస్ గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రంధాలయ సిబ్బంది లక్ష్మి, ఇమ్మానియేలు, అనిల్ పాల్గొన్నారు.

# గుండె పోటుతో పంచాయితీ కార్యదర్శి మృతి



**కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 23**

మండలంలోనీ పెదారికట్ల గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ (55) గుండె పోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియచేసారు.గత కొన్ని సంవత్సరాలుగా ఆయన కొనకనమిట్ల మండలంలో పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు.గతంలో మునగపాడు,వెలిగండ్ల,సిద్దవరం,గొట్లగట్టు గ్రామాలకు పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు.పంచాయితీ కార్యదదర్శి మృతికి మండలంలోని అధికారులు,పంచాయితీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బందిసంతాపం తెలియచేశారు.

# ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ను ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన తెదేపా ముస్లిమ్స్



పామూరు, పెన్ పవర్, మార్చి 23

ఈనెల 26వ తేదీ బుధవారం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ముస్లిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇఫ్తార్ విందుకు కనిగిరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కు తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో షేక్ షంషూర్, షేక్ ,గౌస్ బాషా, షేక్. హాజీ గౌస్, షేక్.ఆర్ఆర్ రఫీ, షేక్. పత్తు మస్తాన్, షేక్ సుభాని ,మొబీనా మౌలాలి, మాచర్ల రెహ్మాన్, ఖజా రహమతుల్లా, పులి నాయిబా ,ఖాదర్ బాషా, యలమందల అస్లీమ్, షేక్ కావేరి రసూల్, షేక్ బాదుల్లా, షేక్ పులి నాయిబా. టిడిపి నాయకులు ఉన్నారు.

# ఒంగోలులో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ స్థాపించాలి

- పార్లమెంటులో మాగుంట గళం



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 23**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 జిల్లాలు ఉండగా, కేవలం 12 జిల్లాలలో మాత్రమే ఇ.ఎస్.ఐ. వైద్యశాలలు వున్నాయని, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం వున్న ప్రకాశం జిల్లాలో 3,003 చిన్న, మధ్యతరహా, పెద్ద కర్మాగారాలలో 86,000 మంది ఉద్యోగ కార్మికులు వున్నారని, జిల్లా కేంద్రం ఒంగోలులో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ లేకపోవటంతో ప్రైవేటు వైద్యశాలలలో చికిత్స ఖర్చులు భరించలేక వారంతా చాలా ఇబ్బంది పడుచున్నారని, ఒంగోలులో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ స్థాపించాలని ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి కోరారు. రూలు – 377 క్రింద ఒంగోలులో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ ఏర్పాటుపై పార్లమెంటులో మాగుంట మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ కార్మికులు, కార్మిక సంఘాలు సంవత్సరాల తరబడి ఒంగోలులో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ స్థాపించాలని కోరుచున్నారని, కనుక జిల్లా అధిక విస్తీర్ణం, ఎక్కువ కర్మాగారాలు, హెచ్చు కార్మికులు, వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఒంగోలు జిల్లా కేంద్రంలో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ స్థాపించాలని కోరారు.

# బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పరామర్శ

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 23**

రాజ్య సభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసినదే. దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదివారం వైవీ సుబ్బారెడ్డి.. భద్రా రెడ్డిలను కలిసి పరామర్శించారు. పిచ్చమ్మ మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.






# దేశ స్వాతంత్ర్యము కోసం పోరాడి, చిరునవ్వుతో ఉరి కంభాని ముద్దాడి, వీరమరణం పొందిన భారతీయ ముద్ద బిడ్డలు..

## వారు మండే అగ్ని గోళాలు. జ్వలించే నిప్పు కణాలు,రెపరెపలాడే విప్లవ పతాకాలు..... దేశం కోసం ప్రాణం తీశారు, ప్రాణం వదిలారు.

## జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 23**

దేశ స్వాతంత్ర్య పోరాటం వివిధ రూపాల్లో జరిగింది. మహాత్మా గాంధీ ఒక మార్గాన్ని ఎంచుకోగా, భగత్ సింగ్ మరో మార్గాన్ని ఎంచుకున్నారు.చరిత్ర పునరావృతం కాదు. కానీ ఘటనలను పోలిన ఘటనలు జరుగుతూ ఉంటా యి. ఆ విధంగా గత చరిత్రలో జరిగిన కొన్ని సంఘటనలు మరో రూపంలో ఇప్పుడు కూడా జరుగుతున్నాయా అనిపిస్తుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు ప్ .స్వరూపరెడ్డి పేర్కొన్నారు . ఆదివారం నాడు రాచర్ల స్పందన విద్యా సంస్థ ల్లో జరిగిన కార్యక్రమంలో స్వరూపరెడ్డి పాల్గొని ప్రసంగించి విద్యార్థిని, విద్యార్థులకు దేశ భక్తిని పురి గొల్పారు. 1919లో మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు దశలో ఉండగా భారత దేశంలో స్వాతంత్ర్యోద్యమం కొత్త ఉత్సాహంతో ఉరకలు వేసిందని. దానికి ముఖ్యమైన కారణం ఆ యుద్ధ కాలంలో సామ్రాజ్యవాదం బలహీనపడి నూతన సోషలిస్టు రాజ్యమైన సోవియట్ యూనియన్ అవతరించడం, దాని ప్రభావంతో దేశ దేశాలలో వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యోద్యమాలు పుంజుకున్నాయని. దీనిని అదుపు చేయడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదం త్రిముఖ వ్యూహాన్ని అనుసరించిందని పేర్కొన్నారు.

ఒకటి మాంటెగ్ ఛైమ్సు ఫోర్డ్ సంస్కరణల ద్వారా భారతీయుల స్వాతంత్ర్య అభిలాషను గుర్తించామన్న భావనను కల్పించి సంతప్తిపర్చడం. రెండు నిర్బంధ చర్యలతో ఉద్యమాన్ని అణచివేయడం. మూడు హిందూ-ముస్లిం ఘర్షణలు సృష్టించి ప్రజల మధ్య చీలికలు పెట్టడం. భారతీయుల స్వాతంత్ర్యోద్యమ అభిలాషను అణచివేయడానికి మార్చి మొదటి వారంలో రౌలట్ చట్టం తీసుకు వచ్చిందన్నారు. నిరసన తెలిపే హక్కు, ఊరేగింపులు, సభలు జరుపుకునే, సంఘాలు పెట్టుకునే హక్కు ఆఖరికి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కును సైతం ఈ చట్టం లాగేసుకుందన్నారు. పౌరుల కదలికలపై తీవ్రమైన ఆంక్షలు విధించిందన్నారు.

ఈ చట్టానికి వ్యతిరేకంగా అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్‌లో ప్రజలు ఏప్రిల్ 14న సభ జరుపుకోవడానికి జమ కూడారని. దీన్ని అదునుగా తీసుకుని నాటి పోలీసు అధికారి డయ్యర్ ప్రజలపై విచక్షణారహితంగా కాల్పులు సాగించాడని. ఈ కాల్పుల్లో 1200 మంది అసువులు బాశారన్నారు. స్వాతంత్యోద్యమ చరిత్రలో ఇది రక్తాక్షరాలతో లిఖించిన అధ్యాయం. భారత దేశం భగ్గుమందన్నారు.

1921 –22లో దేశమంతా స్వాతంత్ర్యోద్యమ గాలులు వీచాయని. బ్రిటిష్ వారికి పన్నులు చెల్లించ నిరాకరించడం మొదలుకొని విదేశీ వస్తు బహిష్కరణ వరకు ఇది సాగిందన్నారు. గాంధీ ఈ ఉద్యమాన్ని శాంతియుత సత్యాగ్రహ రూపంలో సాగించారని. అయితే 1922 ఫిబ్రవరిలో చౌరీచౌరాలో జరిగిన ఘటనను ఆసరా చేసుకుని గాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని ఉపసంహరించారన్నారు.

జలియన్‌వాలాబాగ్ ఘటనతో చలించిపోయిన భగత్ సింగ్ తన 12వ ఏటనే ఆ స్థలాన్ని సందర్శించి పోరాట స్ఫూర్తిని పొందాడని. 14వ ఏట స్కూలును బహిష్కరించి బ్రిటిషువారిపై తిరుగుబాటు చేశాడన్నారు. 1923లో హిందూస్థాన్ రిపబ్లికన్ ఆర్మీలో సభ్యుడుగా చేరాడని. 1925లో మొదటిసారి అరెస్టు వారంటు వచ్చిందన్నారు. 1926 నుంచి నౌజవాన్ భారత సభలో చురుకైన పాత్ర పోషించాడన్నారు. 1928లో సైమన్ గోబ్యాక్ ఉద్యమంలో లాలా లజపతిరాయ్‌పై లాఠీ ఝుళిపించి మరణానికి కారకుడైన శాండర్స్‌ను హత్య చేయడంతో భగత్‌సింగ్ రాజకీయ జీవితం బయట ప్రపంచానికి వెల్లడైందని పేర్కొన్నారు.



బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడారు భగత్ సింగ్. 1931, మార్చి 23న రాత్రి 7.30 గంటలకి నాటి బ్రిటిష్ పాలకులు భగత్ సింగ్‌తోపాటు విప్లవ యోధులు సుఖ్ దేవ్, రాజ్ గురులను హుస్సైన్‌వాలా జైల్లో ఉరి తీశారని. ఈ ముగ్గుర్ని ఉరి కొయ్యల ముందు వరుసగా నిలబెట్టగా.. వీరు ఏ మాత్రం అధైర్యపడకపోగా.. చిరునవ్వుతో మృత్యువును ఆహ్వానించారన్నారు. భరతమాతను దాస్యశృంఖలాల నుంచి విడిపించడం కోసం భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ప్రాణత్యాగం చేసిన రోజును షహీదీ దివాస్‌గా జరుపుకొంటూ.. ఈ వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నాం.వారి త్యాగ ఫలితంగానే ఈనాడు మనం స్వేచ్ఛా వాయువులను పీల్చు కోగలు తున్నాం అన్నారు. కానీ నేడు యువతలో కొంతమంది బాధ్యత లేకుండా ప్రవర్తి స్తున్నారు. డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారు. భగత్ సింగ్ లా శాస్త్రీయ దృక్పథం, దేశభక్తి, నిరంతర పుస్తక పఠనం వంటి లక్షణాలను నేటి యువత అలవర్చుకోవాలని కోరారు. మనలో మనం దేశభక్తిని పెంపొందించుకొని ముందుకు సాగాలన్నారు. దేశం మనకు ఏంచేసిందనేది ప్రధానం కాదని మనం దేశానికి ఏంచేశామనేది ప్రధానం అన్నారు. దేశాభివృద్ధి కోసం నేటి యువత నడుంబిగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# శ్రీ నారాయణ స్వామికి ప్రత్యేక పూజలు

## వైభవంగా అభిషేకోత్సవం, గోపూజ , మహా నైవేద్యం







**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 23**

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి ప్రీతికమైన రోజు కావడంతో శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు మరియు శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి వారి మూల విరాట్ ను వివిధ రకాల పూలమాలలతో అలంకరించి పంచామృతాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా నారాయణస్వామి అభిషేకోత్సవం అర్చకులు మంకాల ప్రసాద్ శర్మ వేదమంత్రాలతో ఘనముగా నిర్వహించారు ఆలయ ప్రాంగణంలోని గోశాలలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు తదుపరి భక్తులు మహా నైవేద్యంతో వేడుకగా భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం రేగులచెలక గ్రామమునకు చెందిన కందుల శ్రీనివాసులు రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముడుమాల నారాయణరెడ్డి, కందుల తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులు ,నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు, భరత్ రెడ్డి కుటుంబ సభ్యులు, రవీంద్రారెడ్డి కుటుంబ సభ్యులు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# 108 అత్యవసర సమయాలలో సద్వినియోగం చేసుకోండి




**పామూరు, పెన్ పవర్, మార్చి 23.**

108 అత్యవసర సమయాలలో సద్వినియోగం చేసుకోవాలని ఈఎంటి మహేష్, ఈఎంటి హరి లు కోరారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ఆదివారం ఈఎంటి మహేష్ ఈఎంటి హరి లు మాట్లాడుతూ డి ఎం హెచ్ ఓ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ అత్యవసర సమయాలలో 108 సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు.

# కందులు, శనగలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**అర్ధవీడు , పెన్ పవర్, మార్చి 23**

కందులు, శనగలు రైతులు కొనుగోలుకు కేంద్రం ఏర్పాటు చేసినట్లు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్కే మహమ్మద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధవీడు మండలానికి కందులు, శనగలు సొసైటి (పిఎసిఎస్ ) ల ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కందులకు రూ 7550లు , శనగ పంటకు రూ 5650లు ప్రభుత్వం మద్దతు ధరనిర్ణయించిందని. రైతులందరూ రైతూ సేవ కేంద్రాలలో ఆధార్ కార్డు ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. అమ్మిన వెంటనే వారి బ్యాంకు ఖాతల్లోకి డబ్బులు జమ అవుతాయని తెలిపారు.

# ఉద్యమ సూర్యుడు జేబీ శ్రీధర్ అస్తమయం

- విధ్యార్థి దశ నుంచే ఉద్యమాల బాట
- ఐదు దశాబ్ధాలుగా ప్రజా పోరాటాలలో చెరగని ముద్ర
- 12 ఏళ్ల పాటు విశాంలాధ్ర విలేకరిగా సేవలు
- కార్యకర్త నుంచి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా సేవలు
- శ్రీధర్ లోటు సీపీపీకి తీరని లోటు..
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, జంగాల అజయ్‌కుమార్,
- జేబీ శ్రీధర్‌కు నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర నాయకులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు
- శ్రీధర్ పోరాట పటిమ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుని నివాళులర్పించిన రాజకీయ,ప్రజాసంఘాల ప్రముఖులు









**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 23:**

ఉద్యమ సూర్యుడు కామ్రేడ్ జేబీ శ్రీధర్ అస్తమించారు. విధ్యార్థి స్థాయి నుంచి ఉద్యమాల బాట పట్టిన జెల్ది భాగ్యశ్రీధర్ ఆదివారం తెల్లవారు జామున తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. సీపీఐ సానుభూతిపరులైన తల్లిదండ్రులు ఆనందరావు మార్తమ్మల పోరాట ఉద్యమ లక్షణాలను పునికిపుచ్చుకుని విధ్యార్థి దశ నుంచి ఉద్యమకారుడిగా ప్రజా సమస్యలపై పోరాటం చేయటం ప్రారంభించారు. సుమారు ఐదు దశాబ్ధాల పాటు కమ్యూనిస్టు పార్టీ సిద్దాంతాల వ్యాప్తికి ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలో అలుపెరగని పోరాటం చేసి బడుగు బలహీన వర్గాలు పేద ప్రజల సమస్యల కోసం అనునిత్యం పోరాటం సాగించారు. పేదలు, కార్మికులు, ఉద్యోగ, బ్యాంకింగ్, ముఠా కార్మికులు, హమాలీలు, రిక్షా, ఆటో రంగం, పారిశుద్ధ్య కార్యికుల సమస్యల పరిష్కారం కోసం జేబీ శ్రీధర్ ముందుండి పోరాటం చేసేవారు. బాపట్లలో జరిగిన వామపక్ష ఉద్యమాల్లో శ్రీధర్ కీలక పాత్ర పోషించారు. ఉద్యమాల్లో చురగ్గా పాల్గొనటం వలన ఆరోగ్యంపై అశ్రద్ద చేయటం వలన ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది. హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి తుది శ్వాస వరకు ఉద్యమమే ఉపిరిగా ప్రజా సమస్యల పరిష్కారమే ద్యాసగా జేబీ శ్రీధర్ జీవితం గడిపాడు. జేబీ శ్రీధర్ అకస్మిక మృతిపై సీపీఐ రాష్ట్ర కార్యవర్గం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, జంగాల అజయ్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ, జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తదితరులు శ్రీధర్ భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జేబీ శ్రీధర్ ఇక లేరు అంటూ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు శ్రీధర్ పార్ధివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జేబీ శ్రీధర్ 1956 ఆగష్టు 12వ తేదీన వినుకొండంలో జన్మించారు. వారి తల్లిదండ్రులు ఉద్యోగరీత్యా సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి వెళ్లటంలో అక్కడే బాల్యం విదాభాస్యం కొనసాగించారు. కామ్రేడ్ శ్రీధర్ విధ్యార్థి నుంచే ఉద్యమ ప్రస్థానం ప్రారంభించారు. ఉద్యమ నేతగా కొనసాగుతూ సుమారు 12 ఏళ్ల పాటు విశాలాంధ్ర విలేకరిగా గుంటూరులో పనిచేశారు. అనంతరం కొనేళ్లపాటు ప్రకాశం జిల్లా ఒంగొలులో విశాలాంధ్ర బుక్ హౌస్ నడిపారు. ఈ నేపధ్యంలో 2002లో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని బాపట్ల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శిగా ఉమ్మడి గుంటూరు అంధ్రప్రదేశ్ వ్యసాయ కార్మిక సంఘం అధ్యక్షునిగా బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి బాపట్ల నియోజకవర్గంలో సీపీఐ పార్టీ వ్యాప్తిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని పోరాటాలు చేశారు. బాపట్ల పట్టణంలోని శారదాపూరి కాలనీ పలు ప్రాంతాల్లో గూడు లేని పేదల గూడు కల్పన కోసం పోరాటాలు చేసి గుడిసెలు వెయించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ బాపట్ల నుంచి గుంటూరు వరకు పాదయత్ర చేశారు.ఎన్నో ఉద్యోమాలు పోరాటాలు సాగించిన నిష్కలంకమైన కామ్రేడ్‌గా పేరున్న నేతగా జేబీ శ్రీధర్ పేరు తెచ్చుకున్నారు. ఆయన మృతిపై రాజీకీయ పార్టీలు, వామపక్ష నేతలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీ నేతలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, వ్యాపారులు దిగ్భాంతి వ్యక్తి చేసి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపట్ల మాజీ ఎమ్మెల్యేలు కోన రఘుపతి, చీరాల గోవర్ధనరెడ్డి, గాదె వెంకటరెడ్డి శ్రీధర్ మృతిపై దిగ్భాంతి వ్యక్తం చేశారు. శ్రీధర్ భౌతికాయానికి నివాళులర్పించిన వారిలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆరేటి రామారావు, మత్సకార సంఘ రాష్ట్ర కార్యదర్శి పి.నాగాంజనేయులు, చేనేత సంఘం రాష్ట్ర నాయకులు జి.బాలాజీ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రావుల అంజిబాబు, ఐఎల్ రాష్ట్ర నాయకులు శాంతకుమార్, ఎన్ఐఎప్ డబ్ల్యు రాష్ట్ర నాయకులు చెరుకుపల్లి నిర్మల, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కాబోతు ఈశ్వరరావు,గుంటూరు నగర కార్యదర్శి కోట మల్యాద్రి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, సీపీఐఎంఎల్ న్యూ డెమెక్రసీ జిల్లా నాయకులు మేకల ప్రసాద్, సీపీఎం నాయకులు నూతలపాటి కోటేశ్వరావు, నల్లమడ రైతు సంఘం నాయకులు ప్రోపెసర్ విజయ్‌కుమార్, మాచవరం సీపీఐ మాజీ ఎంపీటీసీ వెంకట్రావు, గుంటూరు జిల్లా ఏఐఎఫ్ కార్యదర్శి జంగాల చైతన్య,వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా నాయకులు సత్యానందం,గుంటూరు జిల్లా సిపిఐ ఆఫీస్ కార్యదర్శి రమణ, టీడీపీ నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి, వైసీపీ కాగిత సుదీర్‌బాబు, గవిని కృష్ణమూర్తి, జోగి రాజా, జనసేన సమన్వకర్త నామన శ్రీమన్నారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన నాయకులు తులసి కుమారి, బీఎస్పీ జిల్లా కార్యదర్శి కాగిత కోటేశ్వరావు, గుదే రాజారావు, అంటరానితన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాక, రోజన్‌బాబు,నాయకులు చిరమల ప్రకాశ్‌బాబు, తుమ్మల పూర్ణచంద్రశేఖర్, బత్తుల శామ్యూల్, షేక్ కరిముల్లా, బక్కా వెంకటరామకృష్ణారెడ్డి, మేడా వెంకట్రావు, బందారు శ్రీనివాసరావు, కోటి దాసు, సుబ్బారావు, మల్యాద్రి, ముత్తిరెడ్డి వాసు, ముత్తిరెడ్డి నాగేశ్వరావు, సన్నమూరి శ్రీనివాసరావు మామిడిబత్తుల అశోక్, దుండి కనకారెడ్డి, డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పులిపాటి వీరయ్య, షేక్ ముస్తఫా, మేకల రమణయ్య, షేక్ నాగుర్‌వలీ,సైకం రాజశేఖర్, తదితరులున్నారు.

# పేద విద్యార్థులు ప్రతిభతో ఎదగాలి

**ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్.**





**చల్లపల్లి,పెన్ పవర్, మార్చి 23:**

పేద విద్యార్థులు ప్రతిభతో ఎదగాలని ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. ఆదివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని ఐవీఎం హోంలో డాక్టర్ సురేష్ – రోజా దంపతులు తమ ఆర్థిక సహకారంతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ చదువుకుంటున్న వివిధ గ్రామాలకు చెందిన 280 మంది విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ అందచేశారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వేములపల్లి స్విటిన్ రాస్, వేములపల్లి సోఫి, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజే రాష్ట్ర డైరీని ఆవిష్కరించిన మాజీ మంత్రి ప్రతిపాటి



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 23:**

చిలకలూరిపేట : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కి సంబంధించిన రాష్ట్ర డైరీని ఆదివారం నాడు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం పని చేసే జర్నలిస్టుల పట్ల కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అంకితభావం తో వారి పట్ల సానుకూల దృక్పథం వహిస్తుందని పేర్కొన్నారు,ప్రతి ఒక్కరూ వృత్తి గౌరవం పెంచుకునే విధంగా పనిచేయాలని కోరారు నేడు జర్నలిజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవాలన్నారు. కొన్ని యాజమాన్యాల ధోరణులవల్ల మీడియా విశ్వసనీయత దెబ్బ తిన్నదని అన్నారు. సోషల్ మీడియా లేకపోతే ప్రజలకు అర్ధ సత్యాలు, అవాస్తవాలు మాత్రమే చేరి ఉండేవన్నారు. రానున్న రోజుల్లో సోషల్ మీడియా మరింత బలోపేతం అవుతుందని, అయితే అందులో తప్పు చేసేవారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా వ్యవహరించదని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్ ,ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ దరియవలి, కమిటీ సభ్యులు సుందర్ బాబు, కొచ్చర్ల చందు, రమేష్,మనోహర్,సాంబశివరావు, శివ కోటేశ్వరరావు ,రావిపాటి రాజా, ఎన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య

**వేటపాలెం,పెన్ పవర్,మార్చ్ 23**

వేటపాలెం మండలం రామన్నపేట గ్రామంలో ఆదివారం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హాజరయ్యారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ, జనసేన కార్య కర్తలు, నాయకులు ఉన్నారు.





# టీడీపీ శ్రేణులకు పార్టీ సభ్యత్వ కార్డే అసలైన గుర్తింపు కార్డు

**తెలుగుదేశం నేతలు, సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి**



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 23:**

చిలకలూరిపేట:తెలుగుదేశం కుటుంబసభ్యులకు పార్టీ సభ్యత్వ కార్డే అసలు సిసలైన గుర్తింపు కార్డు అని, దాని ద్వారా లభించే గౌరవం ఎంతో విలువైనదని, అధికారంతో సంబంధం లేకుండా ఎప్పుడూ ప్రజల కోసం పనిచేయడం ఒకవరమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం ఆయన పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులకు టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల్ని ఉద్దేశించి మాట్లాడారు. కుటుంబ సాధికార సారథుల నియామక ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తిచేయాలని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు సాధికార సారథుల జాబితాలో విధిగా నమోదై ఉండాలని ప్రత్తిపాటి సూచించారు. సంక్షేమ పథకాలు అర్హులకే అందాలనేది కూటమి ప్రభుత్వ సదుద్దేశమని, కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొనే ఉగాది నుంచి చంద్రబాబు ప్రభుత్వం పీ–4 పథకాన్ని ప్రారంభించనుందన్నారు. రాష్ట్రంలోని పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించి, ప్రతి ఒక్కరి ఆదాయం పెంచి, తద్వారా రాష్ట్ర తలసరి ఆదాయం పెంచాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రత్తిపాటి తెలిపారు. టీడీపీ సభ్యత్వాన్ని మించిన గుర్తింపుకార్డు మరోటి ఉండదని, తెలుగుదేశం కుటుంబ సభ్యులుగా మనల్ని గర్వపడేలా చేసేది సభ్యత్వం కార్డేనని పుల్లారావు అభిప్రాయపడ్డారు. మండల, గ్రామనాయకులు సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు చేరేలా చూడాలని, అవసరమైతే ఇంటింటికీ తిరిగి కార్డులు పంపిణీచేసి, కూటమిప్రభుత్వ పనితీరుపై కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకోవాలని పుల్లారావు సూచించారు. కార్యక్రమంలో చైర్మన్ షేక్ రఫాని, టిడిపి నాయకులు షేక్ టీడీపీ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమద్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయి బాబు, మద్దుమాల రవి, క్లస్టర్, యూనిట్ ఇంచార్జి లు మరియు నాయకులు తదితులున్నారు.



# నాగవరపమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కొండయ్య







**వేటపాలెం, పెన్ పవర్ , మార్చ్ 23**

వేటపాలెం మండలం రామన్నపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారిని చీరాల ఎమ్మెల్యే మద్దలూరి మాల కొండయ్య ఆదివారం దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆయనకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు .అనంతరం గవిని సోమయ్య నిర్వహించు పొంగళ్ల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .ఆయన వెంట పలువురు టిడిపి , జనసేన నేతలు పాల్గొన్నారు .

# తెలుగుదేశం పార్టీలో చేరికలు

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

ఎమ్మెల్యేచేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరుతున్నాం





**కందుకూరు పెన్ పవర్, మార్చి 23:**

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని వాక గ్రామానికి పొడమేకల చెంచయ్య, తిరుపతి, రమేష్, సుబ్బయ్య, బూచి మల్లికార్జున సన్నిబోయిన బాలయ్య పొడమేకల కృష్ణ కుటుంబాల వారు వైసీపీ పార్టీ రాజీనామా చేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ముందుగా పార్టీలో చేరిన అందరికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని తెలియజేశారు. పాత, కొత్త నాయకులందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో శ్రమిస్తున్నారని వారి అభివృద్ధిలో భాగస్వామ్యం కావటానికి పార్టీలో చేరుతున్నామని పార్టీలో చేరిన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, వాయల శ్రీను, పాదాల మురళీకృష్ణ, టి శ్రీకాంత్, పి సుబ్రహ్మణ్యం, పెల్లేటి శ్రీను, పాదాల జాలిరెడ్డి, పి చిరంజీవి పాల్గొన్నారు.

# ఘనంగా పసుపులేటి గౌతం జయంతి వేడుకలు



**పామూరు, పెన్ పవర్ ,మార్చ్ 23**

పసుపులేటి గౌతం జయంతి సందర్భంగా వారి మిత్రులు ఆయన జ్ఞాపకార్థం పట్టణములోని సి,ఎస్.పురం రోడ్డు నాగివారి బజార్ నందు ఆదివారం మిత్రుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భౌతికంగా మాకు దూరంగా ఉన్నా సరే ఆయన జ్ఞాపకాలు ఎప్పుడు మాతోనే ఉంటాయని వారన్నారు. పసుపులేటి గౌతం జయంతి సందర్భంగా పట్టణములోని యాచకులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# పామూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తిరిగి చేసిన డీఎస్పీ

## సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆకస్మిక తనిఖీ

**పామూరు, పెన్ పవర్, మార్చి 23**

కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్. ఆదివారం పామూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ను కలిగిరి డి.ఎస్.పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. రికార్డులను అసంపూర్ణంగా ఉండడం వలన పోలీస్ సిబ్బందిని పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు రికార్డులను సక్రమంగా ఉంచాలని డీఎస్పీ. సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు.



# ప్రకాశం బాలికల హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు అదరహో

## కరస్పాండెంట్ కంచర్ల రామయ్య





**కందుకూరు పెన్ పవర్, మార్చి 23:**

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ బాలికల హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు నింగి నంటాయని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఆదివారం ఒక ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన వేడుకలు సాయంత్రం 4 గంటల వరకు నిర్విరామంగా జరిగాయి. ఇంజనీరింగ్-డిప్లమో-డిగ్రీ నర్సింగ్ విద్యార్థినులు అలుపు-సొలుపూ లేకుండా పలు పాటలకు అనుగుణంగా నృత్యాలు చేయడం విశేషం. ఈ సందర్భంగా వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రామయ్య మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవితకు అవసరమైన ప్రాథమిక వనరుల ఏర్పాటులో కాలేజీని అగ్ర భాగాన నిలుపుతామని విద్యార్థుల హర్ష ధ్వానాల మధ్య వెల్లడించారు. ఇందులో భాగంగా భవిష్యత్తులో కీలకం కానున్న ఎ.ఐ టెక్నాలజీకి సంబంధించి పది లక్షల పైగా వెచ్చించి ప్రత్యేక ప్రయోగశాలను టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ ఏర్పాటు చేస్తున్నారని అనుగుణంగా నైపుణ్యవంతులైన శిక్షకులను కూడా అందుబాటులో కి తెస్తున్నారని రామయ్య తెలిపారు.

జఉపాధికి ప్రకాశం ప్రణాళిక భరోసాజ: టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లేస్మెంట్స్ లో అమ్మాయిలిదే అగ్రస్థానం కావడం హర్షదాయకమన్నారు. డిగ్రీ నర్సింగ్ విద్యార్థినులు రాష్ట్ర నలుమూలల నుండి వివిధ కేటగిరీలు వారు చేరిన ఎంతో ఐక్యంగా ఉండటం ప్రకాశం సంస్కృతికి తార్కాండమన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల ఉన్నతికి ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల వలె నర్సింగ్ విద్యార్థులు భవిష్యత్తుకు వైద్యరంగంలో ప్రముఖులతో శిక్షణ,డైరెక్షన్ ఇప్పిస్తామన్నారు. ఏ కోర్సులో చేరిన ప్రకాశం విద్యార్థి నుంచి ఉపాధి పొందేలా ప్రణాళికను రూపొందిస్తామని విజయ్ భరోసా ఇచ్చారు. భారీ గజమాలతో యాజమాన్య ప్రతినిధులను విద్యార్థిను లు కరస్పాండెంట్ కే.రామయ్య టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ ను అలంకరింప చేశారు. కరస్పాండెంట్ ను శాలువాతో సత్కరించారు. హాస్టల్ సిబ్బంది చందన విజయలక్ష్మి ల ఆధ్వర్యంలో విద్యార్థినులు శాలువా కప్పారు.

కాలేజీ డైరెక్టర్ శాసనమండలిలో ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ కుమారుడు అభి కార్తికేయ 9 సంవత్సరాలు తోబ,తోబ,కనులను తాకే ఓ కలా పాటలకు నృత్యం చేసి విద్యార్థి లను ఆకట్టుకున్నారు. ప్లేస్మెంట్ సెల్ సహాయక అధికారి సుమలత కూతురు లక్ష్మీ శ్రావ్య బుజ్జి తల్లి, కాకినాడ తదితర మిశ్రమ పాటలకు డాన్స్ చేసి విద్యార్థులను ఉరూత లాగించారు. బృందావనానికి చింధులు నేర్పి పాటకు పది మంది విద్యార్థిలను చేసిన కోలాటం వార్షికోత్సవానికే హైలెట్ గా నిలిచింది. వందలాది మంది విద్యార్థినులు లేచి నిలబడి కరతాళ ద్వానులతో ప్రశంసించడం విశేషం. రెండో సంవత్సరం బీ.టెక్ కే.రాజేశ్వరి అనగనగా అందాల లోకం పాటకు డాన్స్ చేసి ప్రేక్షకులను అలరించింది. ఫస్ట్ ఇయర్ విద్యార్థిని పి వీరమ్మ దిగు,దిగు నాధ పాటకు నృత్యం చేసింది. మూడవ సంవత్సరం విద్యార్థినులు బి.మాధవి ఎం.జాహ్నవి భరుసారే మెగ మెగ, స్టైల్ ఎ,స్టైల్ ఎ తెలుగోడి స్టైల్ పాటలకు వేసిన స్టెప్పులు విద్యార్థిలను ఉర్రుత లాగించారు. నర్సింగ్ విద్యార్థినులు ఆర్.కీర్తన ఆర్.నవ్య శ్రీ సుందరి-సుందరి, దివాలి,దివాలి పాటలకు డాన్స్ చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం - జిల్లా ఎస్పీ

## ఏ.ఆర్ దామోదర్ - ముస్లిం సోదరులకు ఎస్పీ రంజాన్ శుభాకాంక్షలు







**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 23**

పండుగ అనేది ఏ మతానికి సంబంధించినది అయినా దాని వెనక ఒక సందేశం దాగి ఉంటుందని, ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి బోధిస్తుందని మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రంజాన్ ఉపవాసాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కల్యాణ మండపంలో ఆదివారం ముస్లిం పోలీసు సిబ్బందికి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ హాజరై, ఇఫ్తార్ విందును స్వీకరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మత సామరస్యాన్ని చాటిందని, ఈ విందులో ముస్లిం పోలీసు అధికారులు , సిబ్బందితో పాటు ఇతర పోలీసు అధికారులు సైతం పాల్గొన్నారన్నారు. ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు. రంజాన్ మాసం త్యాగానికి, దానధర్మాలకు, దైవచింతనకు ప్రతీక అని, ఈ మాసంలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు చేయడం ద్వారా మనలోని చెడు ఆలోచనలను, అలవాట్లను విడిచిపెట్టి మంచి మార్గంలో నడవడానికి దోహదం చేస్తుందన్నారు. ఉపవాసాలు ఉండే ముస్లింలు వేసవి కాలంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో కలిసి మెలిసి ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని సూచించారు. మౌజన్ ఎస్.కె అబ్దుల్లా ప్రార్థన చేయించి, అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ రాయపాటి.శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమణారెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

డిఎస్పీ బాలసుబ్రమణ్యం



**కందుకూరు పెన్ పవర్, మార్చి 23:**

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో ఎవరైనా బెట్టింగ్ లకు పాల్పడితే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని కందుకూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ( డి.ఎస్.పి) బాలసుబ్రమణ్యం హెచ్చరించారు. కందుకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా పెడుతున్నాం అని అన్నారు. గతంలో బెట్టింగులకు పాల్పడిన పాత నేరస్తుల వివరాలను సేకరించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి పై నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ద్వారా బెట్టింగ్ కు పాల్పడినా, గుంపులు గుంపులుగా కూర్చుని సెల్ చూస్తూ బెట్టింగ్స్ వేస్తున్న అలాంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు తమ బిడ్డలు కానీ, తమ భర్తలు కానీ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నారని సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అని గుర్తు చేశారు. అంతేకాకుండా క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకుని అనేక మంది సూసైడ్ చేసుకుంటున్నారని, ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు గుర్తించాలి అని అన్నారు. మీ చుట్టుపక్కల ఇండ్లలో గాని, షాపుల్లో గాని లేదా ఏదైనా ప్రదేశంలో గానీ క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసు వారికి తెలియపరచవలెను లేనియెడల సదరు ఇండ్లు, షాపు లేదా ప్రదేశం యొక్క యజమానిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని అన్నారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారి సమాచారం ఎవరిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డయల్ 100/112 కు సమాచారం అందించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## నాదెండ్లలో ఘనవ్యర్థాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 23**

నాదెండ్ల మండల పరిధిలో సోమవారం నుండి శుక్రవారం వరకు ఐదు రోజులపాటు ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం జరగనున్నట్లు నాదెండ్ల ఎంపీడీవో స్వరూప రాణి ఆదివారం తెలిపారు. నాదెండ్ల గ్రామంలో ఉన్న ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఉన్నతాధికారులు నియోజకవర్గ స్థాయి స్థానిక శిక్షణ కేంద్రంగా ఎంపిక చేయడంతో నియోజకవర్గంలోని మూడు మండలాల అధికారులు, సిబ్బంది నాదెండ్లలో జరిగే శిక్షణ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు ఆమె వివరించారు. మండలాల వారీగా జరిగే ఈ కార్యక్రమంలో సోమవారం నాదెండ్ల మండలం, మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు చిలకలూరిపేట మండలం, గురువారం, శుక్రవారం ఎడ్లపాడు మండలానికి చెందిన ప్రభుత్వ యంత్రాంగం హాజరుకానున్నట్లు స్వరూప రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎమ్మార్సీలు, క్లాప్ మిత్రాలు, గ్రీన్ గార్డులు హాజరుకానున్నారు.

## పోలీసులు నిఘానేత్రంలో అడిగొప్పల అమ్మవారి తిరునాళ్ల

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాట్లు చేసాం**

**ఆలయ ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు అసిస్టెంట్ కమిషనర్ పి సైదమ్మ బాయ్**



**పెన్ పవర్ కారంపూడి మార్చి 23వ**

పల్నాడు జిల్లా దుర్గి మండలం అడిగొప్పల నిదానంపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ నిదానంపాటి అమ్మవారి తిరణాల కన్నుల పండుగ నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు అసిస్టెంట్ కమిషనర్ సైదమ్మ భాయ్ వెల్లడించారు. ఈ తిరునాళ్ల పోలీసుల నిఘానేత్రంలో జరుగుతుందని గురజాల డిఎస్పి పర్యవేక్షణలో ఆలయం చుట్టుప్రక్కల అడిగొప్పల గ్రామంలో భారీ గేట్లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న పోలీస్ సిబ్బంది. ఆదివారం సాయంత్రం ఏడు గంటల నుండి అడిగొప్పల గ్రామంలో యాగంటి కుటుంబ సభ్యులు అమ్మవారి కుంకుమ బండి మరియు సుమారుగా30 కుంకుమ బండ్లు మేళతాళాలతో బయలుదేరి నిదానంపాడు శ్రీ లక్ష్మీ నిదానంపాటి అమ్మవారి దేవస్థానానికి చేరుకొని ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## అంబేద్కర్ వారసులపై పెడన ఎస్సై ఓవర్ యాక్షన్ - ఎస్సీ సంఘాల ఆగ్రహం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం,మార్చి 23:**

పెడన పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు వెళ్లిన ఎస్సీ నాయకులను స్థానిక ఎస్సై సత్యనారాయణ అడ్డుకున్న ఘటన ఉద్రిక్తతలకు దారి తీసింది. ఎస్సై ఎందుకు అడ్డుకున్నారనే విషయంపై ఎస్సీ సంఘాలు మండిపడుతున్నాయి. “రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేయడానికి ఎవరినైనా అనుమతి అడగాలా? ప్రభుత్వ అనుమతి అవసరమా? లేక దళిత వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఎస్సై అనుమతి తీసుకోవాలా?” అంటూ ఎస్సీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై అధికారుల సమగ్ర విచారణ జరిపి, బాధ్యత వహించాల్సిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పెడనలో ఈ ఘటనపై దళిత సంఘాలు, రాజకీయ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారుల వివరణ కోరుతున్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం వాసవి క్లబ్ కృషి...!

**చల్లపల్లి, పెన్ పవర్, మార్చి 23**

చల్లపల్లి వాసవి క్లబ్ అధ్యక్షురాలు మాజేటి అమరవాణి ఆదివారం చల్లపల్లిలోని వాసవి క్లబ్ కార్యాలయంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం జరిగింది. డాక్టర్ మణికంఠ రోగులకు పరీక్షలు చేశారు. వారికి అవసరమైన మందులు క్లబ్ ఆధ్వర్యంలో ఉచితముగా అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు దింటకుర్తి జ్యోతి, అన్నం సత్యవాణి, జూపూడి కిరణ్, ఉరిమి సువర్చల పాల్గొన్నారు.



### పెడన ఎస్సైపై ఎస్సీ సంఘాల తీవ్ర ఆగ్రహం

# దళితులపై వివక్ష కొనసాగుతోందా?

**పెడన పట్టణంలో ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు ఎప్పటికప్పుడు వివక్షకు గురవుతుండడం కలకలం రేపుతోంది.**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 23:**

ఈ నేపథ్యంలో పెడన ఎస్సై సత్యనారాయణ తీరుపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఆయన చార్జ్ తీసుకున్నప్పటి నుండి దళితులపై దాడులు పెరిగాయని, పైగా దాడి చేసిన వారికే అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకటి కాదు..

**రెండు కాదు - ఎస్సై తీరుపై పెరుగుతున్న విమర్శలు.**

**1.చెన్నూరు వినాయక చవితి ఘటన**

వినాయక చవితి ఊరేగింపులో అంబేద్కర్ పాటను ప్లే చేశారనే కారణంగా అగ్రవర్ణాలకు చెందిన కొందరు ఎస్సీ వర్గానికి చెందిన యువకులపై విచక్షణారహితంగా దాడి చేశారు. అయితే, ఈ ఘటనలో బాధితులపైనే అదనపు ఒత్తిడి తెచ్చేలా పోలీసులు వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయి.

**2.తూర్పు తెలుగు పాలెం సంక్రాంతి ఘటన**

సంక్రాంతి పండుగ రోజు అదే అగ్రవర్ణానికి చెందిన కొందరు దళిత యువకులను అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఇంట్లో నుంచి ఈడ్చుకుంటూ వచ్చి దాడి చేశారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ, ఎస్సై తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు అనుమతి?

ఇటీవల పెడన పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు వెళ్లిన ఎస్సీ నాయకులను ఎస్సై సత్యనారాయణ అడ్డుకోవడం తీవ్ర దుమారాన్ని రేపింది. దీనిపై ఎస్సీ సంఘాలు మండిపడుతున్నాయి. “రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి నివాళులు అర్పించేందుకు ఎవరి అనుమతి తీసుకోవాలి? ఇది ప్రభుత్వ అనుమతి కావాలా? లేక దళిత వ్యతిరేఖిగా వ్యవహరిస్తున్న ఎస్సై అనుమతులు తీసుకోవాలా?” అంటూ ప్రశ్నిస్తున్నాయి.

**ఎస్సైపై ఉన్నతాధికారుల విచారణ ఎందుకు లేదు?**

దళితులపై దాడులు జరిగిన ప్రతిసారి బాధితుల ఫిర్యాదులను పట్టించుకోకుండా, నిందితులకు అండగా ఉండడమే కాకుండా ఈ అంశాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టకపోవడం గమనార్హం. “ఎస్సై పై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా విచారణ జరగకపోవడం ఏమిటి? పోలీసు వ్యవస్థలోనే వివక్ష కొనసాగుతుందా?” అంటూ ఎస్సీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

దళిత సంఘాల డిమాండ్లు

1. పెడన ఎస్సైపై కఠిన చర్యలు తీసుకోవాలి.
2. దళితులపై జరిపిన దాడుల కేసులను తిరిగి పరిశీలించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
3. దళితులకు రక్షణ కల్పించేలా పోలీసు వ్యవస్థను సమర్థంగా అమలు చేయాలి.

ఈ అంశంపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది. అయితే, పెడనలో పోలీసుల వైఖరి మారకపోతే ఈ నిరసనలు మరింత ఉధృతం కానున్నాయి.

# బొప్పూడిలో కాటూరి మెడికల్ కళాశాల ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన పుల్లారావు



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 23:**

చిలకలూరిపేట (రూరల్ )కాటూరి వైద్యకళాశాల, ఎన్టీఆర్ వైద్యసేవ విభాగం సంయుక్తంగా అందిస్తున్న ఉచిత వైద్య సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం ఆయన చిలకలూరిపేట మండలంలోని బొప్పూడిలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొప్పూడితో పాటు చుట్టుపక్కల 5 గ్రామాల ప్రజల కోసం గ్రామ కూటమి నేతలు కాటూరి మెడికల్ కళాశాల, ఎన్టీఆర్ వైద్యసేవ విభాగం ఆధ్వర్యంలో గ్రామస్తులకోసం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పలు అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి వైద్యసిబ్బంది శిబిరంలోనే ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఇంజక్షన్లు అందించారన్నారు. దీర్ఘకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారు మాత్రం కాటూరి వైద్య కళాశాలకు వెళ్లి అక్కడ ఉచిత వైద్య సేవలు పొందే ఏర్పాట్లు చేశారన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ కింద అన్నిరకాల దీర్ఘకాలిక వ్యాధులకు కూటమి ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్యచికిత్సలు అందిస్తోందన్నారు. ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం ఎంత మాత్రం మంచిది కాదన్న ప్రత్తిపాటి, ఎవరు ఎలాంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా ప్రభుత్వం నుంచి వారికి తగిన సాయం అందేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టిడిపి నాయకులు నెల్లూరి సదా శివరావు, జవ్వాజి మధన్ మోహన్, అంబటి సొంబాబు, గుంటూ కోటేశ్వరరావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు కాటూరి మెడికల్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సంపటాలమ్మ అమ్మవారి గ్రామసంచారం ప్రారంభం..!

**చల్లపల్లి, పెన్ పవర్, మార్చి 23**

చల్లపల్లి గ్రామ దేవత, చల్లని తల్లి, కోరిన కోరికలు తీర్చే ఇలవేలుపు శ్రీ సంపటాలమ్మ అమ్మవారి గ్రామసంచారం వైభవంగా ప్రారంభమైంది. తొలుత ఆలయంలో ఆలయ వంశపారంపర్య పూజారి చల్లపల్లి కోటేశ్వరరావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, అమ్మవారి పుట్టింటి వారైన పత్తిపాటి వారు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ సంచారానికి అమ్మవారి ఘటం బిందెను ఆలయం నుంచీ బయటకు తీసుకురాగా డప్పు వాయిద్యాల హోరులో అమ్మవారి జయజయ ధ్వానాల నడుమ అమ్మవారు గ్రామసంచారానికి బయలుదేరారు. తొలుత పడమర వీధిలోని అమ్మవారి పుట్టింటి వారైన పత్తిపాటి వారి ఇంటికి అమ్మవారు వెళ్ళగా అమ్మవారికి పుట్టింటి వారు పసుపు కుంకుమలు సమర్పించిన అనంతరం అమ్మవారు తిరిగి దేవాలయానికి చేరుకొని అక్కడి నుంచి గ్రామ సంచారానికి బయలుదేరారు. కోటేశ్వరరావు కుమారులు చల్లపల్లి నరేష్, పూర్ణలు అమ్మవారి ఘటం బిందెను శిరస్సున ఉంచుకుని



గ్రామంలో సంచరించగా భక్తులు అమ్మవారికి వారు పోసి పసుపు కుంకుమలు సమర్పించారు. చల్లపల్లి మునసబ్ గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు విన్నకోట శంకర్, పత్తిపాటి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ప్రెసిడెంట్ గా గెలుపొందిన బాపట్ల జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 23:**

రాష్ట్ర స్థాయి లో మాజీ సైనికులకు స్టేట్ అసోసియేషన్ కోసం జరిగిన ఎన్నికలలో పోటీ చేసిన బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ఆయన ప్రత్యర్థి ఎన్టీఆర్ జిల్లా (విజయవాడ) అధ్యక్షులు గరిమెళ్ళ శివ నాగేశ్వర రావు పై భారీ మెజారిటీ తో గెలుపొందారు. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా అనంతపురం జిల్లా అధ్యక్షులు పి విశ్వేశ్వర రావు తన ప్రత్యర్థి కర్నూలు జిల్లా అధ్యక్షులు పేరయ్య చౌదరి పై గెలుపొందారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా రాజమండ్రి వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది డాక్టర్ సూరెడ్డి శివ కుమార్ తన ప్రత్యర్థి గిద్దలూరు సెక్రటరీ పై గెలుపొందారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా పలాస అధ్యక్షులు ఐ మన్మధరావు తన ప్రత్యర్థి విశాఖపట్టణం వాస్తవ్యులు కాకి వెంకట రమణ రెడ్డి పై గెలుపొందారు. రాష్ట్ర కోశాధికారి గా విజయవాడ కు చెందిన ఉమామహేశ్వర రావు తన ప్రత్యర్థి అయిన చిత్తూరు సెక్రటరీ కలిశెట్టి సిద్దయ్య పై గెలుపొందారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో మొట్ట మొదటి సారి ప్రతిష్టాత్మకంగా పోలీసు బందోబస్తు మధ్య ఉన్నతాధికారుల సమాక్షంలో పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించటం సంతోష దాయకం అని నూతన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తన కమిటీ సభ్యులతో కలిసి తెలియ జేశారు. రాష్ట్ర స్థాయిలో కమిటీ ఏర్పడుటకు తన వంతు శాయశక్తులా కృషి చేసిన అడహక్ కమిటీ అధ్యక్షులు కే గోవిందరావు కు అధ్యక్షులు తాండ్ర తో పాటు నూతన కమిటీ సభ్యులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. మా మీద నమ్మకంతో ఎన్నుకున్న రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికులకు అండగా ఉంటాము అని, మీ నమ్మకాని వమ్ము చేయబోము అని హామీ ఇచ్చారు. నూతన రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ఈ ఎన్నికలకు సహకరించిన పోలీసు వారికి, ఏర్పాట్లు పర్యవేక్షించిన మంగళగిరి అసోసియేషన్ వారికి మరియు ప్రతి మాజీ సైనికుని కి సరస్సు వంచి నమస్కారాలు తెలిపారు.

## రేపు కారంపూడి తహశీల్దార్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్

**పెన్ పవర్ కారంపూడి మార్చి 23వ**



కారంపూడి తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు కారంపూడి తహశీల్దార్ ఆర్. వెంకటేశ్వర్లు నాయక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా మండల స్థాయి అధికారులు అందరూ తహశీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని చెప్పారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం మండల స్థాయిని వదిలి జిల్లాస్థాయి వరకు వెళ్లి.. తమ అమూల్యమైన సమయాన్ని వృధా చేసుకోవద్దని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో అర్జీ పెట్టిన కూడా తాహసిల్దారు వద్దకే.. అర్జీ వస్తుంది కాబట్టి ప్రజలంతా గ్రహించి.. మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తమ అర్జీలను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అర్జీదారుడుకి రసీదు కూడా అందజేయడం జరుగుతుందని తాహసిల్దార్ తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి. సమస్యను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ జరుగుతుందని తెలిపారు.

## ఇక నుంచి వాహన నెంబర్ ప్లేట్లపై పిచ్చి రాతలు కనిపిస్తే ఉపేక్షించేది లేదు

**బాపట్ల పట్టణ సీఐ రాంబాబు**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 23:**

బాపట్ల పాత బస్టాండ్ వద్ద పట్టణ సీఐ రాంబాబు వాహన తనిఖీలు నిర్వహించారు. ఇకపై కార్లు, ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్లపై చిలిపి రాతలు, సినిమా హీరోల ఫోటోలు కనిపిస్తే వాహనదారులకు చుక్కలు చూపిస్తామంటున్నారు..వాహనదారులు వివరాలు దొరకకుండా చాలామంది నెంబర్ ప్లేట్ పై నెంబర్లు గుర్తించకుండా రకరకాల డిజైన్లు పేర్లు, స్టిక్కర్లతో తప్పించుకుంటున్నారని రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు తెలిపారు.

## వెలుగు ఫౌండేషన్ చందమామ బాబు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన - మంత్రి కొల్లు రవీంద్ర..!



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం మార్చి 23:**


టీడీపీ సీనియర్ నాయకులు కొనకళ్ల బుల్లయ్య, నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణతో కలిసి బాటసారులకు మజ్జిగ పంపిణీ.. స్థానిక బస్టాండ్ దగ్గర వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్రగనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య), నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణ గార్లతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించి బాటసారులకు చల్లటి మజ్జిగ, మంచినీళ్లను పంపిణీ చేశారు. ప్రస్తుత వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటుచేసిన చలివేంద్రాలు కార్మికులకు, బాటసారులకు చాలా ఉపయుక్తంగా ఉంటాయని మంత్రి అన్నారు. గత 10 సంవత్సరాలుగా వెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చందమామ బాబు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను మంత్రి రవీంద్ర ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు, రేపల్లి వసంతరావు, కార్యదర్శి కంచనపల్లి కృష్ణమోహన రావు సభ్యులు, మైత్రి సంఘ నాయకులు వేణు కుమార్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**- డాక్టర్ వంశీనాథరెడ్డి - ఏల్చూరులో ఏషియన్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**

**అద్దంకి, పెన్ పవర్, మార్చి 23**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని ఏషియన్ హాస్పిటల్ వైద్యులు వంశీనాద్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం ఏల్చూరు -2, సచివాలయంలో ఆదివారం నాడు నరసరావుపేట ప్రముఖ వైద్యశాల ఏషియన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తుల నుండి విశేషణ విశేష స్పందన లభించింది. అన్ని రకాల వ్యాధులకు ఏషియన్ హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ వంశీనాథరెడ్డి, గంగాధర్ రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు.వ్యాధి నిర్ధారణ చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి గ్రామానికి చెందిన విప్పల అప్పిరెడ్డి, నరసింహారెడ్డి, ఏపీయుడబ్ల్యూజె బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల సుబ్బారావు తదితరులు ఉచిత వైద్య శిబిరానికి వసతులు సమకూర్చారు. వైద్య శిభిరాన్ని హాస్పిటల్ పర్యవేక్షణ ప్రతినిధి వెంకట్ రెడ్డి పర్యవేక్షించారు.



# సెలవ రోజు కూడా పన్ను వసూళ్ల...

## పన్ను చెల్లించిన వారికి రసీదులు అందజేస్తున్న రెవెన్యూ అధికారులు

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 23:** వారం రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో అంటే మార్చి 31 నాటికి అన్ని రకాల ఆస్తి పన్నులు వసూలు చేస్తున్న మున్సిపల్ రెవిన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది ఆదివారం నాడు కూడా పన్ను వసూళ్ల కార్యక్రమం చేపట్టారు ,దాంట్లో భాగంగానే ఆస్తి పన్ను కు



సంభందించి 65 వేల రూపాయలు బకాయి దారులు ఆదివారం చెల్లించినారు వారికి రెవిన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ ఖాదర్, సచివాలయ రెవిన్యూ అడ్మిన్ సెక్రటరీ ఆంజనేయులు నాయక్ లు రసీదులు అందజేశారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు




## కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో

# అందుబాటులో ఉండని అధికారులు...!

### బదిలీలకు నోచుకోని వివిధ శాఖల సీసీలు...!

### ఎప్పుడు ఉంటారో ఎప్పుడు వస్తారో తెలియని వివిధ శాఖల ఉన్నతాధికారులు.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 23**

ప్రతి సోమవారం కృష్ణా జిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించి మీకోసం కార్యక్రమంలో తప్ప మిగిలిన రోజులలో కొన్ని శాఖల ఉన్నతాధికారులు వివిధ కారణాలతో అందుబాటులో లేకపోవడంతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది.జిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండవలసిన అవసరం ఉంది. వివిధ పనుల నిమిత్తం ప్రజలు వివిధ ప్రాంతాల నుండి మచిలీపట్నం తరలివచ్చి జిల్లా ఉన్నతాధికారులను కలిసి వారి సమస్యలను తెలియజేయడం వినతి పత్రాల ద్వారా సమస్యలను మొరపెట్టుకోవటం జరుగుతూ ఉండేది కానీ కొన్ని శాఖల ఉన్నతాధికారులు మీకోసం రోజున తప్ప మిగిలిన రోజులలో అందుబాటులో లేకపోవడంతో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజలు సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలోకి నెట్టబడుతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కొన్ని శాఖల సీసీలు సంవత్సరాల తరబడి ఒకే చోట ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఉండడంతో వారే

ఉన్నతాధికారులుగా వ్యవహరిస్తూ హడావుడి చేస్తున్నట్లు కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. సీసీలు బదిలీలు లేకపోవడం వలన వారే అధికారులుగా వ్యవహరిస్తూ కార్యాలయానికి వచ్చిన నిరుపేదలకు అధికారులను కలిసే అవకాశాలు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంటుందని పలువురు తెలుపుతున్నారు. మండల స్థాయిలో సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన అక్కడ పరిష్కారం కాకపోవడంతో మీకోసం ద్వారా కొన్ని సమస్యలను పరిష్కరించుకున్న మరికొన్ని సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవడం జరుగుతుంది.కానీ అధికారుల కంటే సీసీలే సమాధానం చెప్పి పంపిస్తున్నారని ఆరోపణ కూడా లేకపోలేదు. ఇదిలా ఉండగా కొన్ని శాఖల అధికారులకు అదనపు బాధ్యతలను అప్పగించడం వలన వారు కార్యాలయం ముఖం చూడటమే అరుదుగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. ఆయా శాఖల పనితీరుపై కూడా పరివేక్షించవలసిన అధికారులు కార్యాలయానికి పిలిపించుకుని సరిపెట్టుకుంటున్నట్లు కూడా తెలియవస్తుంది.జిల్లా ముఖ్య కేంద్రంలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండవలసి ఉంది.కానీ ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఎలాంటి మార్పు రావటం లేదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ నాయకులను కలిసి కొంతమంది అధికారులు వారి పని వారు చేసుకుంటూ పోతున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా ముఖ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆర్డిఓ డిఆర్ఓ తప్ప నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని విమర్శ లు కూడా వినిపిస్తున్నాయి. మీకోసం అన్ని మండలాలతో పాటు మచిలీపట్నం కలెక్టరేట్లో నిర్వహించడం జరుగుతుండగా కొన్ని శాఖల అధికారులు హాజరుకాకుండా కార్యాలయ అధికారులను పంపిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. గతంలో మండల స్థాయిలో నిర్వహించిన స్పందనకు అన్ని శాఖల అధికారులు హాజరయ్యేవారు కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి ఏమీ కనిపించట్లేదు అందరూ జిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నం తరలివచ్చి మీకోసం లో అర్జీలను అందించి వెళుతున్నారు.ఆ అర్జీలపై చర్య కూడా అంతంత మాత్రంగానే ఉంటుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు జిల్లా ముఖ్య కేంద్రంలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్య తీసుకోవాలని మీకోసం లో వచ్చిన అర్జీలను స్వయంగా అధికారులు వెళ్లి విచారించి అర్జీదారులకు న్యాయం జరిగేలా చర్య తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

మరిన్ని వివరాలను
పెన్ పవర్ సంచికలో...




# బెట్టింగ్ జోలికి పోవద్దు..
# క్లీన్ బౌల్డ్ కావద్దు...

### తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం వస్తుందని నమ్మి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడవద్దు...!

### జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 23:**




ఐపీఎల్, టి 20 క్రికెట్ మ్యాచ్లను ఆసరాగా తీసుకొని, అమాయక ప్రజలను, యువకులను టార్గెట్ గా చేసుకొని ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చనే ఆశలు రేకెత్తించే లా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ ఎంతోమంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్న క్రికెట్ బెట్టింగ్ లను కూకటివేళ్లతో పెకలించడానికి కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఐపిఎస్ అన్నారు. ఇటీవల బెట్టింగ్ యాప్స్ వలన చాలామంది ఈజీ మనీకి అలవాటు పడి పెట్టుబడి పెడుతూ చివరికి అప్పుల ఊబిలో కూరిగిపోతూ ఆర్థికంగా నాశనం నాశనం అవ్వడమే కాక తీవ్ర మానసిక పత్రికలోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కనుక ఎవరూ కూడా కష్టపడకుండా వచ్చే నగదుకు ఆశపడి బెట్టింగ్ రాయుళ్ల చేతుల్లో చిక్కుకోవద్దని, మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్పీ తెలిపారు.బెట్టింగ్ యాప్స్ ఎలా మోసం చేస్తాయి?మొదట మీరు చిన్న మొత్తంలో గెలుస్తారు - ఇది మీలో నమ్మకాన్ని పెంచేందుకు కావచ్చు.తర్వాత భారీగా పెట్టుబడి పెట్టేలా ఆకర్షిస్తాయి.ఓడిపోయాక డబ్బు తిరిగి పొందేందుకు మరింత పెట్టుబడి పెడతారు.అప్పులు తీసుకుని మరింత ఎక్కువ కోల్పోతారు.చివరకు బెట్టింగ్ యాప్ నిర్వాహకులు, లోన్ యాప్ ప్రతినిధులు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులను వేధిస్తారు.తీవ్ర ఒత్తిడిని తట్టుకోలేక కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఈ మోసపూరిత వ్యవస్థ వెనుక ఏముంది?నకిలీ అకౌంట్లు, నకిలీ యూపీఐ లావాదేవీలు - అసలు నిర్వాహకులు కనిపించరు.సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను ఉపయోగించి ఆకర్షణీయమైన ప్రకటనలు చేస్తారు.ఇతరుల ఖాతాలను ఉపయోగించి డబ్బు మళ్లింపు %--% ఇది చట్టపరంగా నేరం.చట్ట విరుద్ధమైన మార్గాల్లో నడుస్తున్న యాప్స్, వీటి వెనక పెద్ద ముఠాలే ఉన్నాయిని గుర్తించాలి.బెట్టింగ్ యాప్స్‌లో ఎందుకు ఆడకూడదు? ఎవరూ ఉచితంగా డబ్బు ఇవ్వరు %--% కష్టం చేసుకున్నదే మన సొంతం.బెట్టింగ్‌లో పెట్టిన డబ్బు తిరిగి వచ్చే అవకాశం తక్కువ.ఓడిపోయినవారు తప్పు మళ్లీ చేయకుండా ఉండలేరు. ఇది మందుబాబుల వ్యసనానికి సమానం.ఆర్థికంగా నాశనం చేయడం మాత్రమే కాదు, పరువు పోయేలా వేధింపులు, ఫోన్లు, బెదిరింపులు పెరిగిపోతాయి.చివరకు కుటుంబ సభ్యులను ఒంటరిని చేసి మరణం వైపు నడిపిస్తాయి. ఈ మోసాల బారిన పడకుండా ఉండాలంటే?ఈజీ మనీ" మాయకు గురి కాకండి %--% శ్రమించిందే శాశ్వత సంపాదన. అప్పుల కోసం బలవంతంగా లొంగకండి %--% బ్యాంక్‌లను, చట్టబద్ధమైన మార్గాలను వినియోగించుకోండి.సోషల్ మీడియాలో వచ్చే ప్రమోషన్లను నమ్మొద్దు %--% అవన్నీ మోసపూరితమైన లింకులు. ప్రభుత్వ అనుమతి లేని బెట్టింగ్ యాప్స్ వాడడం నేరం %--% ఇది చట్టపరంగా శిక్షారం. మన పిల్లలు, యువత బెట్టింగ్ యాప్స్ వైపు మొగ్గుచూపితే వారిని అడ్డుకోవాలి. నిజమైన సంపాదన అనేది మీ శ్రమ, మీ నైపుణ్యం, మీ తెలివితేటలపై ఆధారపడి ఉంటుంది. "ఉచితంగా డబ్బు వస్తుంది" అనే వలలో చిక్కుకోవద్దు! మీ కుటుంబాన్ని, భవిష్యత్తును కాపాడుకోండి. బెట్టింగ్ యాప్స్‌కు వీలైనంత దూరంగా ఉండండి! ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమాయకుల అలవాట్లను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడిన, నిర్వహించిన ఎంతటివారినైనా ఉపేక్షించబోమని లేదని, వారిపై ఆంధ్రప్రదేశ్ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాక కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరం మేరకు సస్పెక్ట్ సీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని, ఊరికే వచ్చే నగదు వెనుక అనేక నష్టాలు దాగి ఉన్నాయని యువత గుర్తు ఎరగాలని, అనవసర ఆర్భాటాలకు పోయి తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేయవద్దని, తెలియజేశారు.

## రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే

# తప్పుడు కేసులు..

### తనపై తప్పుడు కేసులకు కథ, దర్శకత్వం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుదే.: మాజీమంత్రి విడుదల రజిని.



**పెన్ పవర్ చిలకలూరిపేట రూరల్ ప్రతినిధి మార్చి 23**

చిలకలూరిపేట:ఒక పథకం ప్రకారం రాజకీయ ప్రేరేత కక్షతో తనపై తప్పుడు కేసు బనాయించారని మాజీ మంత్రి విడుదల రజిని చెప్పారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు దర్శకత్వంలో ఒక కట్టు కథ అల్లి పాత్రలను ప్రవేశపెట్టి తనపై కక్ష తీర్చుకునే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.గతంలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఫోన్ టాపింగ్ పాల్పడిన ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఇరుగురు పోలీసు అధికారుల సస్పెండ్ కూడా కారణమయ్యారని తెలిపారు.అందుకు సంబంధించిన ఎఫ్.ఐ.ఆర్ కాపీని చూపించారు.తాను నిజాయితీతో నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలన్న సదుద్దేశంతో రాజకీయాల్లో ఉన్నానని వెల్లడించారు.తనపై ఫిర్యాదు చేసిన వ్యక్తులు ఎవరో తనకు తెలియదని కనీసం వారు ఎప్పుడు కూడా తన కార్యాలయానికి రాలేదని వెల్లడించారు.తమ వ్యాపారాల్లో ఉన్న వస్తువులను అప్పిపుచ్చుకునేందుకు టిడిపికి చెందిన వ్యాపారులు లావు శ్రీకృష్ణదేవరాయలను సంప్రదిస్తే ఆయన డైరెక్షన్లో కట్టుకథ సృష్టించి దాన్ని తన అనుకూల మీడియా ద్వార రాజకీయ కక్ష సాధింప పాల్పడుతున్నారని మండిపడ్డారు.తనపై పెట్టిన కేసు రెడ్ బుక్ రాజ్యాంగ అమల్లో భాగమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను లావు శ్రీకృష్ణదేవరాయలు చేసిన కుటిల రాజకీయాల గురించి ఏనాడు బయట పెట్టలేదని తద్వారా రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కూడా తనకు లేదని వెల్లడించారు.ఈ విషయం తాను లావు శ్రీకృష్ణదేవరాయలు పార్టీ మారినప్పుడు కూడా వెల్లడించలేదని చెప్పారు.కానీ అడుగడుగునా తనపై పక్షగట్టి మహిళా అనే చూడకుండా తనపై తన కుటుంబ సభ్యులపై తన సిబ్బందిపై తప్పుడు కేసులు పెడితే సహించమని, దీన్ని ఎదుర్కొంటామని వెల్లడించారు.నాపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన ఎంపీ లావు ఆఫీస్ నుండి పిర్యాదు లు తయారవుతున్నాయి.

**రాష్ట్రంలో అరాచక పాలనకు పరాకాష్ట రెడ్ బుక్...**

అక్రమ కేసులు పెట్టి రజనీ కళ్ళలో నీళ్ళు తెప్పించాలని ఆనందంతో కొందరు ఇలాంటివి చేస్తున్నారు.ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన భయపడేది లేదు ఎన్ని కేసులు అయినా ఎదుర్కోటానికి సిద్ధం. కేసులు ఎదుర్కొంటాం పార్టీలో నిలబడతాం మళ్ళీ జగన్ ని సీఎం చేసుకుంటాం.లావు శ్రీకృష్ణదేవరాయలు ని అప్పటి మాజీ ముఖ్యమంత్రి జగన్ కాల్ డేటా గురించి అడిగితే తల దించుకున్నారు.లావు శ్రీకృష్ణదేవరాయలు గత ప్రభుత్వంలో వైజాగ్ లో కారు చౌకగా కోట్లు రూపాయలు భూములు కొట్టేశాడు.ఇంకా మరో చెరువు భూమి కూడా కొట్టేసేందుకు పక్కా ప్లాన్ తో వెళ్తున్నాడు. శ్రీకృష్ణదేవరాయులు ఎన్ని చేసినా ఎప్పుడు నేను ప్రశ్నించలేదు, ఇవాళ నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు కాబట్టి చెప్పాల్సి వచ్చింది.

**పేటలో మరో నాయకుడు అవినీతికి కేరాఫ్ అడ్రస్ పత్తిపాటి పుల్లారావు...:** నాపై అనేక మందిని కేసులు పెట్టమని ప్రోత్సహిస్తూ దుర్మార్గానికి పాల్పడుతున్నారు.మా లీగల్ వ్యవస్థ చాలా స్ట్రాంగ్ గా ఉంది ఎలాంటి కేసులు అయినా ఎదుర్కొంటాం.సినీ నటుడు పోసాని పై కేసులు పెట్టి ఏ విధంగా తిప్పారో మళ్లీ మేము అధికారంలోకి వచ్చాక ఇదే రాజ్యాంగాన్ని అమలు చచేస్తాము.ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పత్తిపాటి పుల్లారావు ఎవర్ని వదిలేది లేదు మా ప్రభుత్వం వచ్చిన తర్వాత అంతకి అంత లెక్కలు తేలుస్తాం అని హెచ్చరించారు.

# బోర్డర్ లో ఏఐ రోబోలు.. ఏమేమి చేస్తాయంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ సరిహద్దుల వద్ద నిత్యం సైన్యం పహారా కాస్తుందనే సంగతి తెలిసిందే. అయితే... ఇకపై బోర్డర్ దగ్గర భద్రతను నిర్వహించడానికి అస్సాంలోని గువాహటి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) పరిశోధకులు అధునాతన రోబోలను అభివృద్ధి చేశారని అధికారులు తెలిపారు. ఈ రోబోలు ఏ స్థాయిలో పెర్ఫార్మ్ చేస్తాయనేది వెల్లడించారు.అవును... బోర్డర్ లో సెక్యూరిటీ కోసం అస్సాంలోని ఐఐటీ పరిశోధకులు అధునాతన రోబోలను అభివృద్ధి చేశారు. అత్యంత సవాళ్లతో కూడిన అంతర్జాతీయ సరిహద్దులను నిరంతరం పర్యవేక్షించడానికి ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత రోబోలు అద్భుతంగా పనిచేస్తాయని.. ఈ ఏఐ ఆధారిత నిఘాతో చాలా ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.ఐఐటీలోని డీఏ స్పాటియో రోబోటిక్ లాబొరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్ అభివృద్ధి చేసిన ఈ రోబోలు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నుంచి గుర్తింపు పొందినట్లు తెలుస్తోంది. భారత సైన్యం ఇప్పటికే ఈ నిఘా వ్యవస్థ కోసం ఫీల్డ్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన డీఏ స్పాటియో రోబోటిక్ లాబొరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ అర్నబ్ కుమార్ బర్మాన్... మాన్యువల్ పెట్రోలింగ్ పై ఆధారపడే సంప్రదాయ భద్రతా చర్యలకు భిన్నంగా ఈ రోబోలు స్వయంప్రతిపత్త వ్యవస్థను కలిగి ఉంటాయని అన్నారు. ఇవి అన్ని వాతవరణ పరిస్థితుల్లో సమర్థవంతంగా పనిచేస్తాయని తెలిపారు.అంతర్జాతీయ సరిహద్దుల్లో దుండగులు డ్రోన్లను పంపడం, చొరబాట్లకు ప్రయత్నించడం వంటివి చేసినప్పుడు ఈ రోబోల సెన్సార్లు వెంటనే గుర్తిస్తాయని.. అలర్ట్ చేస్తాయని అర్నబ్ కుమార్ తెలిపారు. నావిగేషన్, ఏఐ ఆధారిత నిఘాతో కూడిన ఈ వ్యవస్థ సరిహద్దు రక్షణ, కీలకమైన మౌలిక సదుపాయాల నిఘా విప్లవాత్మక మార్పు కానుందని అన్నారు.ఇదే సమయంలో... జాతీయ, అంతర్జాతీయ భద్రత విషయంలో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి ఏఐ ఆధారిత అత్యాధునిక నిఘా పరికరాలను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# 'రోజంతా నైటీ వేసుకోమంటున్నాడు'... భర్తపై భార్య పోలీసులకు ఫిర్యాదు!

**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్ లోని అహ్మదాబాద్ లోగల జుహాపురాకు చెందిన 21 ఏళ్ల ఓ మహిళ.. తన భర్త, అత్తమామలు వేధింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేసింది. ఇంట్లో ఉన్నప్పుడు రోజంతా నైటీ ధరించాలని భర్త బలవంతం చేస్తున్నాడని.. తాను ఎప్పుడు పడుకోవాలో, ఎప్పుడు నిద్రలేవాలో ఆయనే డిసైడ్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది!

అవును... 2023 మే నెలలో సౌదీ అరేబియాలో ఆ మహిళకు, ఓ డాక్టర్ కు వివాహం అయ్యింది. వివాహం తర్వాత ఆ మహిళ బాపునగర్ కు వెళ్లింది. అక్కడ భర్త, అత్తమామలతో నివసిస్తుంది! ఈ క్రమంలో తన భర్త డాక్టర్ అని, తాగుడుకు బాగా బానిసైపోయాడని, మాటలతో దూషించాడని ఆమె ఆరోపించింది.ఈ సమయంలో అత్తమామలకు అతని ప్రవర్తనపై ఫిర్యాదు చేస్తే... వారు కూడా అతనికే మద్దతు ఇచ్చి, మరింత దుర్భాషలాడటం ప్రారంభించారని ఆమె ఆరోపించారు. తాను ఎప్పుడు నిద్రపోవాలి, ఎప్పుడు లేవాలి అన్నీ ఆయనే నియంత్రిస్తున్నాడని.. ఆయన పడుకునే ముందు అతని కాళ్లకు మసాజ్ చేయాల్సి వస్తోందని కూడా ఆమె పేర్కొంది.ఈ క్రమంలో... గత ఏడాది మే నెలలో ఫ్యామిలీ అంతా కాశ్మీర్ కు వెళ్లి వచ్చిన తర్వాత పరిస్థితి మరింత దిగజారిందని.. ఆ ట్రిప్ తర్వాత తాను తన పుట్టింటికి తిరిగి వచ్చేసినట్లు తెలిపారు. ఈ సమయంలో మధ్యవర్తిత్వం కోసం ప్రయత్నించినప్పటికీ ఆమె భర్త రాజీకి ప్రయత్నించలేదని ఆమె ఆరోపించారు.దీంతో... తాజాగా ఆమె వెజల్పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆమె చేసిన ఆరోపణలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే... ఆమె భర్త నుంచి కానీ, ఆ ఫ్యామిలీ మెంబర్స్ నుంచి కానీ ఎలాంటి ప్రకటనలు వెలువడలేదు!



# తాలిబాన్ నాయకుడికి స్వేచ్ఛ... ట్రంప్ సంచలన నిర్ణయం ఎందుకంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకొన్న సంగతి తెలిసిందే. ఇందులో కొన్ని ప్రపంచ దేశాలకు షాకిస్తే.. కొన్ని అమెరికా పౌరులకూ షాకిచ్చాయని చెబుతారు. ఈ సమయంలో తాలిబాన్ కీలక నాయకుడి విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు.అవును... అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు తీసుకున్న అనంతరం డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకొంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. ఆ జాబితాలో మరో నిర్ణయం చేరింది. ఇందులో భాగంగా... తాలిబాన్ కీలక నాయకుడికి ట్రంప్ స్వేచ్ఛను ప్రసాదించారు. గతంలో అతడిపై ప్రకటించిన క్యాష్ రివార్డును ఎత్తివేశారు.వివారాల్లోకి వెళ్తే... తాలిబాన్ కీలక నాయకుడు సిరాజుద్దీన్ హక్కానీపై గతంలో 10 మిలియన్ డాలర్ల బహుమతిని అమెరికా ప్రకటించింది. ఎవరైనా సరే అతడిని పట్టిచ్చినా.. లేదా, అతడు ఎక్కడున్నాడనే సమాచారాన్ని తెలియజేసినా ఈ రివార్డు దక్కించుకోవచ్చని తెలిపింది. అయితే... తాజాగా ఆ రివార్డును ట్రంప్ సర్కార్ ఎత్తేసింది.ఈ సందర్భంగా.. తమ చెరలో ఉన్న దేశస్తుడిని విడుదల చేసిన నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని ఆఫ్ఘనిస్తాన్ హోం మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అబ్దుల్ మతీన్ ఖనీ తెలిపారు.వాస్తవానికి 2008లో ఆఫ్ఘన్ రాజధాని కాబుల్ లోని సెరెనా హోటల్ లో అమెరికా పౌరుడు డేవిడ్ హెస్లాతో పాటు ఆరుమంది మృతికి హక్కానీ ప్రధాన సూత్రధారి. ఆ తర్వాత అతన్ని హిట్ లిస్ట్ లో చేర్చింది అమెరికా. ఈ నేపథ్యంలో.. రెండేళ్లుగా అమెరికా చెరలో మగుతున్న అమెరికా పౌరుడు జార్జ్ గ్లెజ్మాన్ ను రిలీజ్ చేసినట్లు ఆఫ్ఘన్ ప్రభుత్వం తెలిపింది.గత వారమే అతనికి విముక్తి కల్పించినట్లు పేర్కొంది. దీని తర్వాత సిరాజుద్దీన్ పై విధించిన నగదు బహుమతిని అమెరికా ఎత్తేసింది. ఈ చర్చలకు ఖతర్ మధ్యవర్తిత్వం వహించగా.. జార్జ్ ని విడిపించడానికి రంగంలోకి దిగిన ట్రంప్.. హక్కానీ విషయంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.





# ప్రజలు మార్కులు వేస్తేనే ... యనమల సంచలన కామెంట్స్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ పుట్టిన నాటి నుంచి ఆ పార్టీలోనే ఉంటూ వచ్చిన సీనియర్ నేతలలో యనమల రామక్రిష్ణుడు ఒకరు. ఆయన ఈ రోజుకీ పొలిట్ బ్యూరో మెంబర్ గా ఉన్నారు. ఆయన లేని టీడీపీ కేబినెట్ 2024ది కావడం విశేషం. ఎన్నో సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవులు అనేకం చేపట్టిన యనమల రెండు టెర్ములు 12 ఏళ్ళ పాటు ఎమ్మెల్సీగా వ్యవహరించారు. ఆయన తాజాగా రెండవ పర్యాయం ఎమ్మెల్సీగా తన పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. ఈసారి ఆయనకు రెన్యూల్ చేస్తారని అనుకున్నా కుదరలేదు. దాంతో చివరి రోజు పదవీ విరమణ చేసిన ఎమ్మెల్సీల కోసం ఏర్పాటు చేసిన వీడ్కోలు మీటింగ్ కి కూడా ఆయన గైర్ హాజరు అయ్యారు. అంతే కాదు బడ్జెట్ సెషన్ చివరి రోజున నిర్వహించిన ఫోటో సెషన్ కి కూడా హాజరు కాలేదు. దాంతో యనమల మళ్ళీ ఎమ్మెల్సీగా చాన్స్ దక్కలేదన్న దాని మీద ఆగ్రహంతో ఉన్నారని అందుకే సీఎం చంద్రబాబు తో ఫోటో సెషన్ కి సైతం రాలేదని ప్రచారం సాగింది ఈ నేపథ్యంలో ఒక యూట్యూబ్ చానల్ కి ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో ఆయన అనేక అంశాలను ప్రస్తావించారు. మరీ ముఖ్యంగా తాను ఫోటో సెషన్ కి గైర్ హాజరు కావడం మీద మాట్లాడుతూ తనకు ఆరోగ్యం సరిగ్గా లేనందువల్లనే వెళ్ళలేదని అన్నారు. ఇందులో వేరే విషయం ఏమీ లేదని అన్నారు. ఇక తాను తన పదవీ కాలాన్ని సక్సెస్ ఫుల్ గా పూర్తి చేసుకున్నాను అని చెప్పారు. తనకు ఎంతో సంతృప్తి ఉందని అన్నారు. తన వయసు ఏడు పదులు దాటిందని అన్నారు ఇంకా పరుగులు పెట్టమంటే ఈనాటి యువతతో సాటిగా పరుగులు పెట్టలేమని అన్నారు. యంగ్ స్టర్స్ రావాలని కోరుకునే వారిలో తాను ఒకరిని అన్నారు. టీడీపీ మరో నాలుగు దశాబ్దాల పాటు బలంగా కొనసాగాలీ అంటే కొత్త రక్తం రావాల్సిందే అన్నారు.తనకు రాజకీయాల్లో తెలిసింది ఒక్కటే పార్టీ ఒక్కటే గుర్తు అని ఆయన అన్నారు. తాను టీడీపీని సైకిల్ ని తప్ప మరో వైపు చూసేది ఈ జనంలో లేదని అన్నారు. మరో వైపు చూస్తే తునిలో తన కుమార్తె దివ్య చక్కగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆమె ఉన్నత విద్యావంతురాలు అని ఆమె నియోజకవర్గంలో అభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు.

తన వరకూ చూస్తే పార్టీ కోసమే పనిచేస్తాను అని యనమల చెప్పారు. పనిచేసే ఓపిక అయితే ఉందని ఆయన అన్నారు. అందువల్ల పార్టీ పరంగా ఏ బాధ్యత ఇచ్చినా సిద్ధమని చెప్పారు. అంటే యనమల 2026లో ఖాళీ అయ్యే రాజ్యసభ సీట్ల మీద చూస్తున్నారని అంటున్నారు.ఆ పదవి ఇస్తే ఆయన పెద్దల సభకు వెళ్ళాలని అనుకుంటున్నారని అంటున్నారు. మరి ఆ విధంగా పార్టీ యనమలను రాజ్యసభకు ఎంపిక చేస్తుందా అన్నది చూడాలి. మరో వైపు చూస్తే యనమల వైసీపీ అధినేత జగన్ తీరు మీద విమర్శలు గుప్పించారు. జగన్ కి ప్రతిపక్ష హోదా అన్నది రాదని అన్నారు. కోరం ప్రకారం 18 మంది సభ్యులు ఉంటేనే లీడర్ ఆఫ్ అపొజిషన్ పదవి దక్కుతుందని అన్నారు. జగన్ కి కూడా ఆ విషయం తెలుసు అని అయినా ఆయన దానిని రాద్ధాంతంగా చేస్తున్నారని అన్నారు. తాను మళ్ళీ అధికారంలోకి వస్తే అధికారుల సంగతి చూస్తాను అని జగన్ అనడం పట్ల యనమల ఫైర్ అయ్యారు. బెదిరింపు రాజకీయాలు ప్రజాస్వామ్యంలో కుదిరేవి కావని అన్నారు.అయినా మరో నాలుగేళ్ళకు పైగా కూటమి అధికారంలో ఉంటుందని అప్పటిదాకా వైసీపీని ఎలా నిలుపుకుంటారో కూడా జగన్ ఆలోచించుకోవాలని అన్నారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు లోకేష్ దాకా చూసిన యనమల ఆ ముగ్గురిలో ఎవరికి ఎన్ని మార్కులు వేయాలన్న దాని మీద మాట్లాడుతూ మార్కులు వేయాల్సింది తాను కాదని ప్రజలు అని చెప్పారు. ప్రజలు మార్కులు వేస్తేనే ఎవరైనా ఎంతటి స్థాయిలో అయినా ఉండగలరని అన్నారు. మొత్తానికి చూస్తే యనమల అసంతృప్తితో కొంత ఉన్నా కూడా టీడీపీలో తనకు అవకాశాలు ఏమైనా దక్కకపోతాయా అన్నది ఆలోచిస్తున్నారని అంటున్నారు.

# మర్రి తర్వాత వైసీపీకి గుడ్ బై చెప్పే ఎమ్మెల్సీ ?

**హైదరాబాద్ పెన్ పవర్:** పాంచ్ పటాకా అన్నట్లుగా అయిదురుగు ఎమ్మెల్సీలు వైసీపీని వీడిపోయారు. దీనికి పోతుల సునీత తోవ తీశారు. అదే బాటలో కర్రి పద్మశ్రీ, కళ్యాణ్ చక్రవర్తి, జయమంగళ వెంకటరమణ నడిచారు. లేటెస్ట్ గా చూస్తే కనుక వైఎస్సార్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు అయిన మర్రి రాజశేఖర్ పార్టీని వీడి వెళ్ళారు.

ఇపుడు ఆరవ ఎమ్మెల్సీ ఎవరా అని చర్చ అయితే జోరుగా సాగుతోంది. అయితే ఆ ఆరవ ఎమ్మెల్సీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వారే అవుతారని అంటున్నారు. ఆయన మూడు దశాబ్దాల రాజకీయ జీవితం కలిగిన సీనియర్ మోస్ట్ నేత తోట త్రిమూర్తులు అని ప్రచారం సాగుతోంది.ఆయన 1994లో తొలిసారి రామచంద్రపురం నుంచి గెలిచారు. ఆ తరువాత అనేక సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన టీడీపీ కాంగ్రెస్ ప్రజారాజ్యం వైసీపీ ఇలా పార్టీలు ఎన్నో మారారు. ఇక ఆయన వైసీపీలోకి వచ్చాక ఎమ్మెల్సీ పదవి దక్కింది.ఇవన్నీ ఇలా ఉంటే ఇంతటి సీనియర్ నేత అయినా మంత్రి కావాలన్న కోరిక అయితే ఆయనకు తీరలేదు. ఇపుడు ఆయన తన కుమారుడిని రాజకీయ వారసుడిగా చూసుకోవాలని చూస్తున్నారు. మరో వైపు చూస్తే ఆయన జనసేనలోకి వెళ్తారని ప్రచారం పెద్ద ఎత్తున వ్యాపిస్తోంది.

ఆయన జిల్లాలో వైసీపీ తరఫున గట్టిగా మాట్లాడుతున్నా అమరావతికి వెళ్తే మాత్రం టోన్ మారుతోందని అంటున్నారు. ఇటీవల బడ్జెట్ సెషన్ సందర్భంగా ఆయన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో సన్నిహితంగా మెలగడంతో ఆయన రూట్ ఎటు వైపు అన్నది



మరింతగా చర్చకు వస్తోంది.

పైగా సామాజిక వర్గాల పరంగా జనసేనకు గోదావరి జిల్లాలో ఆదరణ అధికంగా ఉన్న చోట ఆ పార్టీని కాదని వేరే పార్టీ నుంచి రాజకీయం చేయడం కష్టమే అన్నది ఒక సామాజిక వర్గం వారి ఆలోచనగా ఉంది అని అంటున్నారు. ఇక తోట త్రిమూర్తులు విషయం తీసుకుంటే ఆయన వైసీపీలో ఉండలేకపోతున్నారని అంటున్నారు.చాలా కాలంగా ఆయన జనసేనలో చేరుతారని ప్రచారం అయితే పెద్ద ఎత్తున సాగుతూ వచ్చింది. అయితే వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామాలు చేసినా వాటిని చైర్మన్ ఆమోదించక పోవడంతోనే తోట వంటి వారు వెనక్కి తగ్గుతున్నారు తప్ప ఆలోచనలు వేరేగా ఉన్నాయనే అంటున్నారు.ఇంకో వైపు నుంచి చూస్తే కనుక యనమల రామక్రిష్ణుడికి మరోసారి ఎమ్మెల్సీగా చాన్స్ ఇవ్వాలని తోట త్రిమూర్తులు శాసనమండలిలో తన వాయిస్ ని వినిపించడంతో అధికార ప్రతిపక్షాలు రెండూ ఉలిక్కిపడాల్సి వచ్చింది. యనమల టీడీపీ నేత. ఆయనకు మద్దతుగా ఎందుకు తోట తన గొంతుని వినిపించాల్సి వచ్చింది అన్నది మాత్రం అర్థం కావడం లేదని అంటున్నారు.ఇవన్నీ పక్కన పెడితే తోట త్రిమూర్తుల పదవీ కాలం మరో రెండున్నరేళ్ళకు పైగా ఉంది అని అంటున్నారు. తనకు ఇదే హోదాతో కనుక పార్టీ మారినా అవకాశం ఇస్తే కనుక పార్టీ మారేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. అలాగే తన రాజకీయ వారసుడికి టికెట్ మీద హామీ ఇచ్చినా ఆయన గాజు గ్లాస్ అందుకుంటారు అని అంటున్నారు. మొత్తానికి చూస్తే తోట త్రిమూర్తులు మూడు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో నాలుగు పార్టీలు మారారు. అందువల్ల ఆయన పార్టీ మారినా అందులో ఆశ్చర్యం లేదన్న విశ్లేషణలు ఉన్నాయి. చూడాలి మరి ఈ ప్రచారంలో వాస్తవం ఎంత ఉందో.

# వైసీపీని ఖాళీ చేస్తాం...పాత నేత కొత్త సౌండ్ !




**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీని ఖాళీ చేయడమే టీడీపీ కూటమి లక్ష్యమని బీజేపీ సీనియర్ నేత రెండోసారి ఎమ్మెల్సీగా అయిన సోము వీర్రాజు బిగ్ సౌండ్ చేశారు. ఏపీలో అభివృద్ధికి వైసీపీ విఘాతం అని కూడా అన్నారు. విశాఖ పర్యటనలో భాగంగా సోము వీర్రాజు వైసీపీ నుంచి వచ్చి చేరిన వారికి బీజేపీ కండువాలు కప్పారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసీపీని మళ్ళీ జనాలు ఎన్నుకోరని స్పష్టం చేశారు. అసెంబ్లీకి వెళ్ళని వారికి పదవులు ఎందుకు అని జగన్ మీద హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీకి రావాలీ అంటే ప్రతిపక్ష హోదా కావాలని జగన్ కోరుతున్నారని కానీ ఇదే జగన్ కి 2014 నుంచి 2019 మధ్యలో ప్రధాన ప్రతిపక్ష హోదాకు సరిపడా సీట్లు ఇచ్చి జనాలు పంపించారని గుర్తు చేశారు. కానీ అపుడు ఆయన చేసిందేంటి అని సోము నిలదీశారు.జగన్ తొలి మూడేళ్ళు మాత్రమే అసెంబ్లీకి హాజరయ్యారని ఆ తరువాత ఆయన అసెంబ్లీ ముఖం చూడలేదని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చినా జగన్ చేసేది అదే అని తేల్చేశారు. ఏపీలో పాలన గాడిన పెడుతోంది కూటమి ప్రభుత్వమే అని ఆయన అన్నారు. జగన్ ఏలుబడిలో ఏపీ అన్ని రకాలుగా ఇబ్బందుల పాలు అయింది అన్నది జనాలకు బాగా తెలుసు అని సోము వీర్రాజు ఎద్దేవా చేశారు.విశాఖను పాలనా రాజధాని అని చెప్పిన జగన్ విశాఖ అభివృద్ధికి ఒక్క రూపాయి అయినా ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. కేవలం రుషికొండ మీద అయిదు వందల కోట్ల రూపాయలతో విలాసవంతమైన భవనాన్ని ఆయన కట్టుకున్నారని నిందించారు. వైసీపీ వల్ల ఏమీ కాదని తెలిసే జనాలు ఆ పార్టీని ఓడించారని అన్నారు.

ఇక వైసీపీకి వచ్చే ఎన్నికల్లో 20 శాతం ఓట్లు వస్తే గొప్పే అని కూడా ఆయన అన్నారు. ఈసారి వైసీపీ ఓట్లూ సీట్లూ కూడా దారుణంగా తగ్గిపోతాయని ఆయన అన్నారు. వైసీపీ అధినాయకత్వం తీరు కారణంగానే ఇలా జరుగుతోందని అన్నారు.

మొత్తం మీద చూస్తే ఏపీలో వైసీపీని లేకుండా చేస్తామని సోము వీర్రాజు ప్రకటించారు. మూడు పార్టీలే కూటమిగా ఉన్నాయని ఆ పార్టీలదే భవిష్యత్తు అని ఆయన అన్నారు. అంతే కాదు తెలుగు రాష్ట్రాలకు మరీ ముఖ్యంగా ఏపీకి ఏమి చేయాలో ప్రధాని నరేంద్ర మోడీకి బాగా తెలుసు అని ఆయన చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ఆదుకోవడంలో కేంద్రం ముందుకు వచ్చి అన్ని విధాలుగా కాపాడిందని ఆయన గుర్తు చేశారు.ఇవన్నీ ఇలా ఉంటే ఎమ్మెల్సీ అయ్యాక సోము గొంతు మారిందని అంటున్నారు. ఆయన జగన్ మీద గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్రంగానే విమర్శలు చేస్తున్నారని అంటున్నారు. ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ గా ఉన్నపుడు ఆయన జగన్ మనిషిగా ముద్ర పడ్డారన్నది టీడీపీ వారి వైపు నుంచి అనుమానంగా ఉంది. దాంతో ఈ అనుమానాలను పటాపంచలు చేసేందుకు సోము జగన్ అన్న పేరు ఎత్తితేనే ఆగ్రహంతో ఊగిపోతున్నారు. మరి దీనిని టీడీపీ తమ్ముళ్ళు నమ్ముతారా సోము నిజంగానే ఇంతటి వీరావేశంతోనే వైసీపీ మీద విరుచుకుపడుతున్నారా అంటే చూడాలి మరి.

# ఇదేం కొట్టుడు సామీ: ఉప్పల్‌లో ఇషాన్ కిషన్ మెరుపు సెంచరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో భాగంగా రాజస్థాన్?తో జరుగుతోన్న మ్యాచ్?లో సన్ రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్స్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. స్పిన్నరా.. పేసరా అనే దానితో సంబంధమే లేకుండా రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశారు. ముఖ్యంగా టీమిండియా యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఉప్పల్ స్టేడియంలో పరుగుల వర్షం కురిపించాడు. సెకండ్ డౌన్లో బ్యాటింగ్?కు వచ్చిన ఈ ఝూర?ండ్ డైనమేట్.. మెరుపు సెంచరీ చేశాడు. గ్రౌండ్ నలువైపులా ఫోర్లు, సిక్సర్లు బాదుతూ ఆర్ఆర్ బౌలర్లను ఉతికి ఆరేశాడు. కేవలం 45 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లు బాది సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఈ మ్యాచులో మొత్తం 46 బంతులు ఎదుర్కొన్న ఇషాన్ 11 ఫోర్లు, 6 సిక్సర్ల సహయంతో 106 పరుగులు చేశాడు. లీగ్ తొలి మ్యాచులోనే కిషాన్ సెంచరీ చేయడం విశేషం. ఈ మ్యాచులో ట్రావిస్ హెడ్ 67, అభిషేక్ వర్మ 24, నితీష్ రెడ్డి 30, క్లాసెన్ 34 పరుగులతో రాణించడంతో సన్ రైజర్స్ హైదరాబాద్ 286 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఐపీఎల్ హిస్టరీలో ఇది సెకండ్ హాయెస్ట్ స్కోర్. ఫస్ట్ హాయెస్ట్ స్కోర్ 287 కూడా హైదరాబాదేది కావడం విశేషం. మరో రెండు పరుగులు చేసి ఉంటే తమ రికార్డ్?ను తామే ఎస్ఆర్?హెచ్ బ్రేక్ చేసేది.

2024 డిసెంబర్లో జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో 26 ఏళ్ల ఇషాన్‌ను సన్ రైజర్స్ హైదరాబాద్ దక్కించుకుంది. ఇతర ఫ్రాంచైజీలతో పోటీ పడి మరీ రూ11. 25 కోట్ల భారీ ధరకు ఇషాన్ ను కొనుగోలు చేసింది. ఇషాన్?కు ఐపీఎల్?లో మంచి ట్రాక్ రికార్డు ఉంది. లాస్ట్ సీజన్లో ఇషాన్ కిషన్ లీగ్ లోనే మోస్ట్ పాపులర్ టీమ్ ముంబై ఇండియన్స్ తరుపున ఆడాడు. మెగా వేలంలో ఎస్ఆర్?హెచ్ ఇషాన్ ను సొంతం చేసుకుంది. ఎస్ఆర్ హెచ్ మేనేజ్మెంట్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని తొలి మ్యాచులోనే మెరుపు సెంచరీతో నిలబెట్టుకున్నాడు ఇషాన్ కిషన్.

# సన్ రైజర్స్ దెబ్బకు ఆర్చర్ విల విల.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త బౌలింగ్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప్పల్ వేదికగా మన బ్యాటర్లు మరోసారి శివాలెత్తారు. రాజస్థాన్ తో జరుగుతున్న తొలి మ్యాచ్ లో సన్ రైజర్స్ బ్యాటింగ్ లో తడాఖా చూపించింది. కలిసొచ్చిన సొంతగడ్డపై ప్రత్యర్థి బౌలర్లను చితకబాదారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ కు చుక్కలు చూపిస్తూ అతనికి పీడకలనే మిగిల్చారు. హైదరాబాద్ బ్యాటర్ల ధాటికి ఆర్చర్ ఏకంగా 76 పరుగులు సమర్పించుకున్నాడు. నాలుగు ఓవర్ల ఫుల్ స్పెల్ వేసిన ఈ ఇంగ్లీష్ బౌలర్ ను ఏ ఓవర్ వదలలేదు. తొలి ఓవర్ లోనే 23 పరుగులు సమర్పించుకున్న ఆర్చర్.. ఆ తర్వాత 12, 22,23 పరుగులు ఇచ్చాడు. ధారాళంగా పరుగులిచ్చిన ఆర్చర్.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త గణాంకాలు నమోదు చేశాడు. ఐపీఎల్ లో ఇప్పటివరకు ఒకే ఇన్నింగ్స్ లో అత్యధిక పరుగులు ఇచ్చిన రికార్డ్ మోహిత్ శర్మ పేరిట ఉంది. 2024 ఐపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ మోహిత్ శర్మ బౌలింగ్ లో 73 పరుగులు పిండుకున్నారు. తాజాగా ఈ రికార్డును ఆర్చర్ 76 పరుగులతో బ్రేక్ చేశాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. సన్ రైజర్స్ బ్యాటింగ్ లో విరుచుకుపడింది. సొంతగడ్డపై రాజస్థాన్ కు చుక్కలు చూపించింది. వచ్చిన వారు వచ్చినట్టు చితక్కొట్టడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేసింది. తొలి సారి సన్ రైజర్స్ తరపున ఆడుతున్న ఇషాన్ కిషాన్ 45 బంతుల్లో సెంచరీ చేసి దుమ్ము లేపాడు. అతని ఇన్నింగ్స్ లో 6 సిక్సర్లు, 11 ఫోర్లు ఉన్నాయి. ట్రావిస్ హెడ్ (67) హాఫ్ సెంచరీతో మెరుపులు మెరిపించగా.. క్లాసన్(34), నితీష్ రెడ్డి (30) రాణించారు.

# రాయల్స్ కూడా బాదినా.... సన్ రైజర్స్ దే గెలుపు

- **ఉప్పల్ స్టేడియంలో బౌండరీల వర్షం**
- **భారీ స్కోర్లు నమోదైన మ్యాచ్ లో ఎస్ఆర్ హెచ్ విజేత**
- **రాజస్థాన్ పై 44 పరుగుల తేడాతో గెలిచిన సన్ రైజర్స్**



ఐపీఎల్2025లో సన్ రైజర్స్ హైదరాబాద్ విజయంతో శుభారంభం చేసింది. నేడు రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన భారీ స్కోర్ల మ్యాచ్ లో సన్ రైజర్స్ జట్టు 44 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్ హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగుల రికార్డు స్కోరు నమోదు చేసింది. ఇషాన్ కిషన్ (106 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించడం ఇన్నింగ్స్ హైలైట్ గా నిలిచింది. ట్రావిస్ హెడ్ (67), క్లాసెన్ (34), నితీశ్ కుమార్ రెడ్డి (30), అభిషేక్ శర్మ (24) దూకుడుగా ఆడారు. అనంతరం, 287 పరుగుల ఛేజింగ్ లో రాజస్థాన్ రాయల్స్ కూడా ఏమాత్రం తగ్గేదే లే అన్నట్టుగా పోరాడింది. చివరికి 20 ఓవర్లలో 6 వికెట్లకు 242 పరుగులు చేసింది. ఓ దశలో ఇంపాక్ట్ ప్లేయర్ సంజు శాంసన్, వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ ధ్రువ్ జురెల్ క్రీజులో ఉన్నంత సేపు రాజస్థాన్ రాయల్స్ సంచలన విజయం సాధించేలా అనిపించింది. ఓ దశలో 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన రాజస్థాన్ జట్టును వీరిద్దరూ ముందుండి నడిపించారు. 4వ వికెట్ కు ఏకంగా 111 పరుగులు జోడించి సన్ రైజర్స్ ను భయపెట్టారు.

శాంసన్ 37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సులతో 66 పరుగులు చేయగా... జురెల్ 35 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సులతో 70 పరుగులు చేశాడు. అయితే, శాంసన్ ను హర్షల్ పటేల్ అవుట్ చేయగా, జురెల్ వికెట్ ను జంపా తీశాడు. వీరిద్దరూ జట్టు స్కోరు 161 పరుగుల వద్దే వెనుదిరగడం రాజస్థాన్ రాయల్స్ ను దెబ్బతీసింది. చివర్లో హెట్మెయర్ (23 బంతుల్లో 42), శుభమ్ దూబే (11 బంతుల్లో 34 నాటౌట్) ధాటిగా ఆడే ప్రయత్నం చేసినా ఆ పోరాటం సరిపోలేదు. ఆరెంజ్ ఆర్మీ బౌలర్లలో సిమర్జిత్ సింగ్ 2, హర్షల్ పటేల్ 2, మహ్మద్ షమీ 1, ఆడమ్ జంపా 1 వికెట్ తీశారు. రాజస్థాన్ టీమ్ లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (1) తాత్కాలిక సారథి రియాన్ పరాగ్ (4), నితీశ్ రాణా (11) విఫలమయ్యారు.

ఈ మ్యాచ్ లో రాజస్థాన్ తొలి ఓవర్ నుంచే ధాటిగా ఆడినప్పటికీ కీలక సమయాల్లో వికెట్లు పడడంతో ఛేజింగ్ లో విఫలమైంది. అటు, రాజస్థాన్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ ఓ చెత్త రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు సమర్పించుకున్న బౌలర్ గా నిలిచాడు. ఆర్చర్ 4 ఓవర్లు విసిరి ఒక్క వికెట్ కూడా తీయకుండా 76 పరుగులు ఇచ్చాడు.




సాక్షి మాలిక్ యొక్క తాజా లుక్ కనిపిస్తుంగా ఉన్నప్పటికీ విస్మరించడం అసాధ్యం

# బన్నీకి సన్ పిక్చర్స్ వాటా కూడా ఇస్తుందా?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. బడ్జెట్ ఎంత అన్నది ఇంకా క్లారిటీ రాలేదు గానీ వందల కోట్ల ప్రాజెక్ట్ అని తెలుస్తోంది. అయితే ఈసినిమాలో భాగస్వామ్యం కావాలని అల్లు అరవింద్ కొన్ని ప్రయత్నాలు చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. గీతా ఆర్ట్స్ ని సినిమాలో భాగం చేయాలని, సమ ర్పణగా వేయాలని ప్లాన్ చేసినట్లు వార్తలొచ్చాయి. కానీ అందుకు సన్ పిక్చర్స్ అంగీకరించలేదని తెలిసింది. ఇలా భాగస్వామ్యం కుదరకపోవడంతో బన్నీ ఆ సినిమా చేయడం లేదని కూడా మీడియాలో ప్రచారం జరిగింది. ప్రాజెక్ట్ రద్దవుతుందని...అందుకు కారణం ఒప్పందం కుదరకపోవడంతోనేనని కోలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. అటుపై కొన్ని రోజులకు బన్నీకి భారీ పారితోషికం ఆఫర్ చేసి అన్ని సమస్యలను పరిష్కరించుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. తాజాగా ఈ సినిమాకి బన్నీ 170 కోట్లకు పైగా పారితోషికం తీసుకుంటున్నట్లు వార్తలొస్తున్నాయి. అలాగే సినిమాలో 15 శాతం వాటా వచ్చేలా సన్ పిక్చర్స్ తో ఒప్పందం చేసుకున్నట్లు వినిపిస్తుంది. మరి ఇందులో నిజమెంతో తెలియాలి. బన్నీ కి పాన్ ఇండియాలో మంచి మార్కెట్ ఉంది. బన్నీ బ్రాండ్ తోనే సినిమా మార్కెట్ అయిపోతుంది. పుష్ప ఫ్రాంచైజీ 2000 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. అందులో రెండవ భాగమే 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. నార్త్ మార్కెట్ లో వందల కోట్లు రాబట్టింది. మొదటి భాగం కూడా నార్త్ రీజియన్ లోనే భారీ వసూళ్లను రాబట్టింది. ఈసారి తమిళ్ డైరెక్టర్-ప్రొడక్షన్ హౌస్ కావడంతో తమిళ్ మార్కెట్ పై కూడా గట్టిగానే గురి పెట్టే అవకాశం ఉంది. ఈనెలాఖరుకల్లా ప్రాజెక్ట్ గురించి అధికారికంగా విషయాలు తెలిసే అవకాశం ఉంది.



కృతి శెట్టి రెడ్ డ్రెస్‌లో సొగసైనదిగా కనిపిస్తోంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com